News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :21 | ఖమ్మం | మంగళవారం, మార్చి 11, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# ప్రణయ్ హత్య కేసులో నిందితుడికి ఉరి శిక్ష

ఏ 2 సుభాష్ శర్మకు ఉరి, మిగతా వారికి జీవిత ఖైదు

- నల్లగొండ కోర్టు సంచలన తీర్పు
- 2018 సెప్టెంబర్ 14న ప్రణయ్ హత్య
- తన కుమార్తె అమృతను
- కులాంతర వివాహం చేసుకున్నాడని
- హత్య చేయించిన మారుతీరావు కేసు విచారణలో ఉండగానే ఏ1 మారుతీరావు ఆత్మహత్య

అప్పట్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ రెండో అడిషనల్ సెషన్స్ కోర్టు నేడు తుది తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఏ2గా ఉన్న సుభాష్ శర్మ కు న్యాయస్థానం తాజాగా మరణశిక్ష విధించింది. సుభాష్ శర్మ బీహార్ కు చెందిన నేరస్తుడు. ఈ కేసులో మిగిలిన ముద్దాయిలకు జీవితఖైదు విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. కాగా, తీర్పు సమయంలో శిక్ష తగ్గించాలని ముద్దాయిలు న్యాయమూర్తిని వేడుకున్నారు. తాము పిల్లలు గలవాళ్లమని, ఈ కేసుతో తమకు సంబంధం లేదని అమృత బాబాయి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. తనకు ముగ్గురు పెళ్లికాని పిల్లలు ఉన్నారని జడ్జి దృష్టికి తీసుకెళ్లారు. కాగా, ఈ కేసులో ఏ1గా ఉన్న మారుతిరావు (అమృత తండ్రి) 2020 మార్చిలో ఆత్మహత్య చేసుకున్నాడు. 2018లో సెప్టెంబరు 14న మిర్యాలగూడలో ప్రణయ్ హత్య జరిగింది. తన కుమార్తెను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడన్న కసితో

వివరాలు 2లో..

# ఢిల్లీలో దీక్ష చేస్తా!

నాకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం

36 సార్లు కాదు 99 సార్లైనా ఢిల్లీ వెళ్తా



- కేంద్రం నుంచి నిధులు రావద్దని బీఆర్ఎస్ చూస్తోంది
- రైతులు బాధ పడ్తుంట్రంటే ఆ ముగ్గురు డ్యాన్సలేస్తుండ్రు
- కేసీఆర్ ను బండకేసి కొట్టి ఓడించిందే నేను
- ఫాంహౌస్ లో కుసోని మందు తాగడం కేసీఆర్ స్ట్రేచరా?
- బీఆర్ఎస్ కు రాష్ట్రంతో సంబంధం లేదు
- అందుకే ఎన్నికల్లో పోటీ చేయడం లేదు
- చిట్ చాట్ లో సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..


తనకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని, కేంద్రం నిధులు ఇవ్వకుంటే అవసరమైతే ఢిల్లీలో ఆమరణ దీక్షకు సైతం సిద్ధమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తాను 36 సార్లు ఢిల్లీ వెళ్లానని లెక్కలు వేస్తున్నారని, కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు సాధించేందుకు 99 సార్లయినా వెళ్తానని అన్నారు. కేంద్రం నుంచి నిధులు రావద్దని కేసీఆర్, కేటీఆర్, హరీశ్ చూస్తున్నారని, రాష్ట్రంలో రైతులు బాధపడుతుంటే ఈ ముగ్గురు తీన్మార్ డ్యాన్సులు వేస్తుండ్రని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ను బండకేసీ కొట్టి ఓడించిందే తానని, కేటీఆర్ మాట్లాడితే స్ట్రేచర్ అంటున్నారని,

## కిషన్ రెడ్డితో చర్చకు రెడీ

కేంద్రం తెలంగాణకు ఎన్ని నిధులు ఇచ్చింది..? తెలంగాణ కేంద్రానికి పన్నుల రూపంలో ఎంత ఇచ్చిందనే అంశంపై కిషన్ రెడ్డితో చర్చించేందుకు తాను, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సిద్ధమని సీఎం అన్నారు. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ హైదరాబాద్ వచ్చి సమీక్ష చస్తే సికింద్రాబాద్ లోనే ఉన్న కిషన్ రెడ్డి ఎందుకు రాలేదని సీఎం ప్రశ్నించారు. తర్వాత కూడా మీటింగ్ అంశాలేమిటనే విషయాన్ని తెలుసుకోలేదని అన్నారు.

## నేడు 'పాపులేషన్ డైనమిక్స్ అండ్ డెవలప్‌మెంట్'పై సదస్సు

హాజరుకానున్న సీఎం చంద్రబాబు



ప్రణాళికశాఖ ఆధ్వర్యంలో అమరావతిలోని ఎస్ఆర్ఎం వర్సిటీలో 'పాపులేషన్ డైనమిక్స్ అండ్ డెవలప్‌మెంట్' అనే అంశంపై మంగళవారం సదస్సు జరగనుంది. సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు

వివరాలు 2లో..

## ఏపీలో నామినేషన్లు దాఖలు చేసిన కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులు

- ఏపీలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు
- నామినేషన్లకు నేడు చివరి రోజు
- రిటర్నింగ్ అధికారికి పత్రాలు సమర్పించిన నలుగురు కూటమి అభ్యర్థులు



ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనుండగా, జనసేన అభ్యర్థిగా నాగబాబు ఇప్పటికే నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్లకు చివరి రోజు

వివరాలు 2లో..

## శ్రీ చైతన్య కళాశాలల్లో ఐటీ దాడులు




- దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య కళాశాలల్లో ఐటీ సోదాలు
- పన్ను ఎగవేత ఆరోపణలపై తనిఖీలు
- నగదు లావాదేవీలపై ఐటీ శాఖ దృష్టి
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు ఇతర నగరాల్లో సోదాలు
- కొనసాగనున్న తనిఖీలు

దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు విస్తృత తనిఖీలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, ముంబై, పూణే, బెంగళూరు నగరాల్లోని శ్రీ చైతన్య కళాశాలల శాఖల్లో ఏకకాలంలో ఈ సోదాలు కొనసా గుతున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ విద్యాసంస్థల్లో అక్రమ లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో ఐటీ అధికారులు

వివరాలు 2లో..

## ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్లు.. హాజరైన రేవంత్, మంత్రులు

- నామినేషన్ దాఖలు చేసిన విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్
- నామినేషన్ కార్యక్రమానికి హాజరైన రేవంత్ రెడ్డి
- సీపీఐ నుండి నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు



తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్ వేశారు. కాంగ్రెస్ తరపున ముగ్గురు అభ్యర్థులు అద్దంకి దయాకర్ ,శంకర్ నాయక్, విజయశాంతి మార్చి 10న అసెంబ్లీలో నామినేషన్ వేశారు. సీఎం రేవంత్ తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,పలువురు మంత్రులు నామినేషన్ కార్యక్రమానికి వచ్చారు. సీపీఐ తరపున నెల్లికంటి సత్యం నామినేషన్ వేశారు. ఇక బీఆర్ఎస్ తరపున దాసోజు శ్రవణ్ నామినేషన్ వేశారు. శ్రవణ్ కు మద్దతుగా కేటీఆర్ పలువురు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చారు. 2025, మార్చి 10తో నామినేషన్ల

వివరాలు 2లో..

## పారిశ్రామిక రాయితీల్లోనూ లంచాలు అడిగారు

- నాటి వైకాపా పాలకులపై మంత్రి లోకేశ్ ధ్వజం
- పారిశ్రామికవేత్తలను ఒప్పించి రాష్ట్రానికి తీసుకొస్తున్నామని వెల్లడి



వైకాపా హయాంలో పాలకులు.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టినవారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన రాయితీలోనూ 50 శాతం లంచం అడిగేవారని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. ఇటీవల దిల్లీలో తనను కలిసిన ఒక పారిశ్రామికవేత్త ఈ విషయం చెప్పారని తెలిపారు. ఏపీలో ఇక అలాంటి పరిస్థితులు ఉండవని వారికి హామీ ఇస్తున్నామన్నారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో ఏర్పాటు చేసిన అశోక్ లేల్యాండ్ యూనిట్‌ను ఈ నెల 19న ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.

వివరాలు 2లో..

## అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూకబ్జాలకు పాల్పడుతున్నారు

హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదుల వెల్లువ




- హైడ్రా నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదులు
- రహదారులు, పార్కులను ఆక్రమించుకుంటున్నారని ఫిర్యాదు
- పాత లేఅవుట్లను చెరిపేసి పొలాలుగా సాగు చేస్తున్నారని ఫిర్యాదులు

వివరాలు 2లో..

## ఆఘ'మేఘాల'పై నామినేషన్

- ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి బీజేపీ బి.ఫారం
- దానిపై సంతకానికి దిల్లీ నుంచి మరో ప్రత్యేక విమానంలో వచ్చిన పురందేశ్వరి
- ఉత్కంఠ మధ్య భాజపా ఎమ్మెల్సీ అభ్యర్థి సోము వీర్రాజు నామినేషన్


వివరాలు 2లో..



## పుష్ప2 లాభాలపై.. హైకోర్టులో పిల్ దాఖలు

- పుష్ప-2 లాభాలను వారికి ఇవ్వాలి: తెలంగాణ హైకోర్టులో పిల్
- రికార్డు స్థాయిలో వసూళ్లు రాబట్టిన పుష్ప-2
- సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఆ లాభాలను జానపద కళాకారులకు ఇవ్వాలంటూ పిల్
- పిల్ దాఖలు చేసిన న్యాయవాది నరసింహారావు

వివరాలు 2లో..






## ఆ పరిస్థితులను అర్థం చేసుకుంటాం

- ఎమ్మెల్సీ దక్కకపోవడంపై ఎస్వీఎస్ఎన్ వర్మ స్పందన
- అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కోసం సీటు త్యాగం చేసిన వర్మ
- ఎమ్మెల్సీ ఖాయమంటూ ప్రచారం
- టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటనతో వర్మకు నిరాశ
- పిఠాపురం టీడీపీ కార్యకర్తలకు సర్దిచెప్పిన వర్మ
- చంద్రబాబు, నారా లోకేశ్ ఆదేశాలే శిరోధార్యమని స్పష్టీకరణ

వివరాలు 2లో..

# ఢిల్లీలో దీక్ష చేస్తా

- మొదటి పేజి తరువాయి

డ్రగ్స్ పార్టీలో దొరకడం స్వేచరా అని ప్రశ్నించారు. ఫాంహౌస్ లో కూర్చోని మందు తాగడం స్వేచరా? అని ప్రశ్నించారు.
కేసీఆర్ తమకు 7 లక్షల 11 వేల కోట్లు అప్పగించి పోయాడని వాటికి వడ్డీలు కట్టేందుకే తమ నడ్డి విరుగుతోందని అన్నారు. రాష్ట్రంలోని ఇరిగేషన్ సమస్యలన్నింటికీ కేసీఆర్ కారణమని అన్నారు. ప్రగతి భవన్ కు జగన్ ను పిలిచి పంచభక్ష పరమాన్నాలు పెట్టింది కేసీఆర్ యే కాదా..? అని ప్రశ్నించారు. రోజమ్మ చేపల పులుసు తిని ఇరిగేషన్ సమస్యలు తెచ్చిపెట్టారని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో హరీశ్ రావు దగ్గరుండి బీజేపీకి ఓట్లు వేయించారని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీతో రాష్ట్రానికి సంబంధం లేదని, ఎన్నికల్లో పోటీ చేయని పార్టీకి ఏం సంబంధమన్నారు. తాము చేపట్టిన కులగణన సత్ఫలితాలను ఇచ్చిందని భావిస్తున్నామని, అన్ని పార్టీలు బీసీలకు ప్రాధాన్యం ఇస్తున్నాయనేందుకు ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికే నిదర్శనమని అన్నారు. కేసీఆర్ హయాంలో ఐదు నెలల పాటు సీఎం ఒక్కరే తప్ప మంత్రులెవరూ లేరని, అప్పుడెవరూ క్యాబినెట్ విస్తరణ గురించి ఆడగలేదని అన్నారు. తాము తప్పక మంత్రి వర్గ విస్తరణ చేస్తామని అన్నారు.

# ఆఘ'మేఘాల'పై నామినేషన్

అమరావతి: ఆఘ'మేఘా'ల్లో అనే మాటకు అచ్చంగా సరిపోయే సంఘటన ఇది! బీ ఫారం ఒక ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి రాగా.. దానిపై సంతకం చేసి ఇచ్చేందుకు పార్టీ అధ్యక్షురాలు మరో ప్రత్యేక విమానంలో దిల్లీ నుంచి వచ్చారు. ఈ ఫారం తీసుకుని నామినేషన్‌ను అసెంబ్లీలో సమర్పించాల్సిన అభ్యర్థి ఉదయం 10.30 గంటలకు రాజమహేంద్రవరం నుంచి బయల్దేరి శరవేగంగా అమరావతికి చేరుకున్నారు. ఎమ్మెల్సీ పదవికి ఇంతటి విలువైన నామినేషన్ ఎప్పుడూ లేదేమో అనే స్థాయిలో నిలిచింది భాజపా ఎమ్మెల్సీ అభ్యర్థి సోము వీర్రాజు నామినేషన్. నామినేషన్ల స్వీకరణకు సోమవారం మధ్యాహ్నం 3 గంటల వరకే గడువు ఉండటంతో ఇంత హడావుడి నెలకొంది. అభ్యర్థి నామినేషన్‌తోపాటు దాఖలు చేయడానికి పార్టీ తరఫున ఇచ్చే ఏ, బీ ఫారాలు ఏపీ భాజపా కార్యాలయంలో అందుబాటులో లేవు.
పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సంతకం చేసిన రెండు ఫారాలు హైదరాబాద్‌లోని భాజపా తెలంగాణ కార్యాలయంలో ఉన్నాయి. అక్కడి బాధ్యుడు టీవీఎస్ఎన్ రాజ్ వాటిని తీసుకుని ప్రత్యేక విమానంలో గన్నవరం చేరుకున్నారు. వాటిపై సంతకం చేయాల్సిన భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పార్లమెంటు సమావేశాల కోసం దిల్లీలో ఉన్నారు. ఆమె బయల్దేరి ఇక్కడికి చేరుకునేసరికి నామినేషన్ల సమయం ముగిసిపోతుందేమోననే ఉద్దేశంతో భాజపా కేంద్ర కార్యాలయం ఆమెతోపాటు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథరాజుకు ఆథరైజేషన్ ఇచ్చింది. ఆ విషయాన్ని కాశీ విశ్వనాథరాజుకు ఫోన్‌లో చెప్పారు. ఏలూరులో ఓ కార్యక్రమానికి వెళుతున్న ఆయన మధ్యలోనే ఆగి, హడావుడిగా గన్నవరం విమానాశ్రయానికి వెళ్లి ఫారాలను తీసుకుని, నేరుగా అసెంబ్లీకి చేరుకున్నారు.
ఎ, బి, ఫారాలపై సంతకం చేసేందుకు అధ్యక్షురాలు పురందేశ్వరి దిల్లీ నుంచి మరో ప్రత్యేక విమానంలో హడావుడిగా బయల్దేరి వచ్చారు. ఆమె చేరుకోవడానికి ఆలస్యమవుతుండడంతో వాటిపై పార్టీ ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథరాజే సంతకాలు చేశారు. వాటినే సోము వీర్రాజు నామినేషన్‌తో జత చేసి సమర్పించారు. నామినేషన్ ప్రక్రియ పూర్తయ్యేసరికి పురందేశ్వరి అసెంబ్లీకి చేరుకున్నారు. సోము వీర్రాజుకు అభినందనలు తెలిపారు. అభ్యర్థితోపాటు పార్టీ ఎమ్మెల్యేలతో కాసేపు సమావేశమై, తర్వాత అందరూ వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. సోము వీర్రాజును సీఎం అభినందించారు.

**14 నిమిషాల ముందు నామినేషన్**

భాజపా అభ్యర్థిగా ఎంపికైన సోము వీర్రాజు ఆయన స్వస్థలమైన రాజమహేంద్రవరం నుంచి సోమవారం ఉదయం హడావుడిగా అమరావతికి బయల్దేరి వచ్చారు. తెదేపా శాసనసభాపక్ష కార్యాలయంలో కూర్చుని నామినేషన్ పత్రాలు, అఫిడవిట్లను సరిచూసుకున్నారు. నామినేషన్ గడువు మరో 14 నిమిషాల్లో ముగుస్తుందనగా మధ్యాహ్నం 2.46 గంటలకు రిటర్నింగ్ అధికారి వద్దకు వెళ్లి నామినేషన్ సమర్పించగలిగారు. ఆయనతోపాటు మంత్రులు కందుల దుర్గేష్, సత్యకుమార్, తెదేపా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఉన్నారు.

# పారిశ్రామిక రాయితీల్లోనూ లంచాలు అడిగారు

- మొదటి పేజి తరువాయి

'పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగించి రాష్ట్రానికి తీసుకొస్తున్నాం. ప్రతిదీ మాకు చెప్పాలి, ప్రతివాళ్లూ వచ్చి మమ్మల్ని కలవాలని పట్టుబట్టడం లేదు. అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం. రాష్ట్రానికి ప్రీమియర్ ఎనర్జీ ప్రాజెక్టు అలాగే వచ్చింది. ఏపీఈడీబీ సీఈవో వారితో సంప్రదింపులన్నీ పూర్తి చేసి, అంగీకారం తెలిపాకే మాకు చెప్పారు' అని లోకేశ్ వెల్లడించారు. సోమవారం ఆయన శాసనసభ లాబీలో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలను చాలా వరకు పరిష్కరించామని తెలిపారు. అంగన్‌వాడీల డిమాండ్ల గురించి ప్రస్తావించగా వాటిలో నాలుగు ఇప్పటికే ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కూడా దృష్టిలో ఉంచుకుని మిగతా డిమాండ్లపై ప్రభుత్వం దృష్టి పెడుతుందన్నారు.

**రివర్స్ టెండరింగ్ లేకుండానే రూ.వెయ్యి కోట్లు ఆదా**

పాఠశాల విద్యార్థులకు ఇచ్చే గుడ్లు, చిక్కీ, స్కూల్ కిట్‌లో రివర్స్ టెండరింగ్ లేకుండానే రూ.వెయ్యి కోట్లు ఆదా చేశామన్నారు. దీన్ని బట్టి జగన్ ప్రభుత్వం దీనిలో ఎంత అవినీతికి పాల్పడిందో అర్థమవుతోందని పేర్కొన్నారు. యూనిఫాంల నాణ్యత కూడా పెంచుతున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జల్లెడపట్టి యూనివర్సిటీలకు వీసీలను నియమిస్తే, కేంద్ర ప్రభుత్వం కూడా వారినే కావాలంటోందని ఆయన వ్యాఖ్యానించారు. యోగివేమన యూనివర్సిటీ వీసీగా నియమించిన ప్రకాశ్‌బాబును కేంద్ర ప్రభుత్వం పుదుచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ వీసీగా ఎంపిక చేయడాన్ని ఆయన ప్రస్తావించారు.

**మొదటిసారి ఎన్నికైన ఎమ్మెల్యేలకు రాజకీయ శిక్షణ**

శాసనసభకు మొదటిసారి ఎన్నికైన ఎమ్మెల్యేలకు రాజకీయపరమైన అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్షలేంటి, ప్రజల్ని, పార్టీ క్యాడర్‌ని ఎలా సమన్వయం చేసుకోవాలన్న విషయంలో వారు కొంత ఇబ్బంది పడుతున్నారని, అందుకే శిక్షణ ఇవ్వాలని భావిస్తున్నట్టు తెలిపారు. పార్టీ విధానాల్ని అర్థం చేసుకుని పనిచేయడంలో.. కొన్నిసార్లు సీనియర్ ఎమ్మెల్యేలతోనే ఇబ్బంది వస్తోందని, తొలిసారి ఎన్నికైనవారికి ఒకసారి చెబితే లైన్ దాటకుండా పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

**బలహీనవర్గాలపై తెదేపా చిత్తశుద్ధికి నిదర్శనం**

మూడు ఎమ్మెల్సీ స్థానాల్నీ బలహీనవర్గాలకే కేటాయించడం ద్వారా బీసీల అభ్యున్నతిపై తన చిత్తశుద్ధిని తెదేపా మరోసారి చాటుకుందని లోకేశ్ పేర్కొన్నారు. శాసనమండలిలో సమర్థంగా వాణి వినిపించగల యువ మహిళా నేతల్ని ప్రోత్సహించేందుకే కావలి గ్రీష్మకు అవకాశం కల్పించారని తెటలిపారు. తెదేపా ప్రతిపక్షంలో ఉండగా బీటీ నాయుడు, బీద రవిచంద్ర చూపించిన విధేయత అందరికీ తెలిసిందేనన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డ ప్రతి ఒక్కరికీ దశలవారీగా పదవులు వస్తాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని భరోసా ఇచ్చారు.

# ప్రణయ్ హత్య కేసులో నిందితుడికి ఉరి శిక్ష

- మొదటి పేజి తరువాయి

మారుతిరావు సుపారీ ఇచ్చి ప్రణయ్ ను హత్య చేయించాడు. కాగా , ఈ కేసు విచారణలో న్యాయస్థానం సమగ్రంగా వ్యవహరించింది. ప్రాసిక్యూషన్ తరపున 78 మంది సాక్షులను విచారించింది. వీరిలో 17 మంది సైంటిఫిక్ అధికారులు నిందితుల మొబైల్ ఫోన్లను విశ్లేషించి, నేరం జరిగిన తర్వాత, ముందు నిందితుల మధ్య సంబంధాలను నిర్ధారించారు. జ్యోతి హాస్పిటల్ వద్ద నమోదైన సీసీ కెమెరా దృశ్యాలు కేసులో కీలక ఆధారంగా మారాయి. అమృతవర్షిణి, ప్రణయ్ కుమార్ తల్లి ప్రేమలత ఇచ్చిన వాంగ్మూలం కూడా ఈ కేసులో కీలకంగా నిలిచింది. నిందితుడు సుభాష్ కుమార్ శర్మను వారు గుర్తించడం కేసును ఛేదించడానికి ఉపయోగపడింది. కేసులో సహకరించిన దర్యాప్తు అధికారులు, సిబ్బందిని న్యాయస్థానం అభినందించింది. మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు నిందితులకు బెయిల్ రాకుండా
ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. దర్యాప్తు అధికారులు నిందితులు తలదాచుకున్న హోటల్స్, లాడ్జీలలోని రికార్డులను సేకరించారు. ప్రతి సాక్ష్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కోర్టుకు సమర్పించారు.

## పార్టీ తనకు అవకాశమిచ్చినా... ముందు పని చేస్తానని చెప్పా

పార్టీ అధిష్ఠానం తనకు గతంలో అవకాశం ఇచ్చినా వద్దని చెప్పి, ముందు పని చేస్తానని చెప్పానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత విజయశాంతి వెల్లడించారు. తాను గతంలోనూ కాంగ్రెస్ పార్టీలో పని చేశానని,
కానీ ఏనాడూ ఇది కావాలని అడగలేదని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ, గతంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు తాను తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. పార్టీ అధిష్ఠానం ఎప్పుడు ఏం నిర్ణయం తీసుకుంటుందో ఎవరికీ తెలియదని వ్యాఖ్యానించారు. ఎవరికి, ఎప్పుడు ఏ బాధ్యత ఇవ్వాలో అప్పుడే ఇచ్చి పని చేయించుకుంటుందని ఆమె అన్నారు. పార్టీలో ఉండి పదవులు రాని వారు కాస్త ఓపిక పట్టాలని సూచించారు. పార్టీ తనకు అవకాశం ఇచ్చినప్పుడే మాట్లాడాలని అనుకున్నానని, అప్పటి వరకు పని చేసుకుంటూ వెళ్లానని విజయశాంతి అన్నారు. అవకాశం కోసం ఎదురు చూశానని, ఇప్పుడు తనకు అవకాశం వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఒక పద్ధతి ఉంటుందని, దాని ప్రకారమే అందరూ పని చేయాలని ఆమె అన్నారు. ప్రజల సమస్యకు పరిష్కారం చూపించే దిశగా తాము పోరాడతామని అన్నారు. ఒక ఆలోచన, ముందుచూపుతో రాష్ట్ర ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించి, అమలు చేస్తోందని అన్నారు.

## అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూకబ్జాలకు పాల్పడుతున్నారు

**హైదరాబాద్** :హైదరాబాద్‌లో అధికారాన్ని ఉపయోగించి కొందరు నాయకులు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు పలువురు ఫిర్యాదు చేశారు.
సోమవారం హైడ్రా నిర్వహించిన ప్రజావాణిలో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు లేఅవుట్లలో రహదారుల కబ్జాలు, పార్కుల ఆక్రమణలపై ఫిర్యాదులు చేశారు. ఈ రోజు మొత్తం 63 ఫిర్యాదులు అందాయి. తుర్కయాంజాల్, ప్రతాపసింగారం, బోడుప్పల్ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని మాజీ మున్సిపల్ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు,
వార్డు మెంబర్లు కబ్జాలకు పాల్పడుతున్నారని వివిధ ప్రాంతాల ప్రజలు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాసు పుస్తకాలను సృష్టించి, పాత లేఅవుట్లను చెరిపేసి పంట పొలాలుగా సాగు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## పుష్ప2 లాభాలపై.. హైకోర్టులో పిల్ దాఖలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2: ది రూల్' మూవీ ఫుల్ రన్‌లో ప్రపంచవ్యాప్తంగా రూ.1871 కోట్ల గ్రాస్ కలెక్షన్లను దక్కించుకుంది. ఈ క్రమంలో 'పుష్ప2' చిత్రానికి వచ్చిన లాభాలపై
తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది.
న్యాయవాది నరసింహారావు ఈ పిల్ దాఖలు చేశారు. బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపు వల్ల.. పుష్ప2 మూవీకి భారీగా ఆదాయం వచ్చిందని.. ఆ డబ్బుని చిన్న చిత్రాల బడ్జెట్ రాయితీకి వినియోగించాలని పేర్కొన్నారు.
అలాగే, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. జానపద కళాకారుల సంక్షేమానికి (పింఛను కోసం) పుష్ప 2కు వచ్చిన లాభాలను కేటాయించాలని న్యాయవాది నరసింహారావు తెలిపారు. బెనిఫిట్ షో, టికెట్ ధరలు పెంపునకు హోంశాఖ ప్రత్యేక అనుమతివ్వడానికి గల కారణాలేంటో చెప్పలేదని న్యాయస్థానానికి వివరించారు.
దాంతో ఇప్పటికే బెనిఫిట్ షోలు, టికెట్ల వసూలు ముగిసింది కదా అని హైకోర్టు సీజే ప్రశ్నించారు. దానికి సమాధానంగా హోంశాఖ ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వడం వల్ల పుష్ప 2కి వచ్చిన లాభం గురించే, పిటీషన్ దాఖలు చేశామని న్యాయవాది వెల్లడించారు. అయితే, అందుకు తగిన సుప్రీంకోర్టు తీర్పు కాపీని సమర్పించాలని ఆదేశిస్తూ.. విచారణ 2 వారాలకు వాయిదా వేశారు హైకోర్టు సీజే.

## శ్రీ చైతన్య కళాశాలల్లో ఐటీ దాడులు

- మొదటి పేజి తరువాయి

ఈ తనిఖీలు చేపట్టారు. విద్యార్థుల నుంచి నగదు రూపంలో ఫీజులు వసూలు చేసి పన్ను ఎగవేతకు పాల్పడినట్లు శ్రీ చైతన్య విద్యా సంస్థలపై అభియోగాలు ఉన్నాయి. మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో ఉన్న శ్రీ చైతన్య కళాశాల ప్రధాన కార్యాలయంలో కార్పొరేట్ వ్యవహారాలు, విద్యార్థులకు సంబంధించిన లావాదేవీలు జరుగుతున్నాయని సమాచారం. ఇక్కడ సుమారు 20 మంది ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. సిబ్బంది సహకారంతో అధికారులు గతంలో ఐటీ శాఖకు సమర్పించిన రిటర్న్‌ను పరిశీలిస్తున్నారు. ఈ సోదాలు ఈరోజుతో పాటు రేపు కూడా కొనసాగే అవకాశం ఉంది. విద్యార్థుల నుంచి నిర్దేశించిన ఫీజులను ఆన్‌లైన్‌లో వసూలు చేయడానికి ఒక సాఫ్ట్‌వేర్‌ను, పన్ను ఎగవేతకు మరో సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నట్లు ఐటీ అధికారులు అనుమానిస్తున్నా రు. శ్రీ చైతన్య కళాశాలల్లో విద్యార్థుల నుంచి నగదు రూపంలోనే ఫీజులు వసూలు చేయాలని ఒత్తిడి తెస్తున్నట్లు ఆరోపణలు ఉ న్నాయి. నగదు రూపంలో వసూలు చేసిన ఫీజులను ఐటీ రిటర్న్‌లో చూపకుండా పన్ను ఎగవేస్తున్నారని అనుమానిస్తున్నా రు. శ్రీ చైతన్య విద్యా సంస్థలు ప్రతి సంవత్సరం విద్యార్థుల నుం చి ఫీజులు, పరీక్ష ఫీజులు, అడ్మిషన్ ఫీజుల రూపంలో వందల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నాయి. ఈ లావాదేవీలు ఎక్కువ గా నగదు రూపంలోనే జరుగుతున్నాయని, దీని ద్వారా పన్ను ఎగవేసే అవకాశం ఉందని ఐటీ అధికారులు అనుమానిస్తున్నారు.

## ఏపీలో నామినేషన్లు దాఖలు చేసిన కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులు

- మొదటి పేజి తరువాయి

కావడంతో కూటమికి చెందిన మిగిలి నలుగురు అభ్యర్థులు ఈ మధ్యాహ్నం నామినేషన్లు వేశారు. టీడీపీ అభ్యర్థులు బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు, బీజేపీ అభ్యర్థి సోము వీర్రాజు అసెంబ్లీలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తమ నామినేషన్ పత్రాలు సమర్పించారు. కాగా, ఏపీలో మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతారు.

## ఆ పరిస్థితులను అర్థం చేసుకుంటాం

పిఠాపురం అసెంబ్లీ స్థానాన్ని పవన్ కల్యాణ్ కోసం త్యాగం చేసిన టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మకు ఎమ్మెల్సీ ఖాయమంటూ చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. అయితే, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థుల జాబితాలో వర్మ పేరు లేదు. ఈ పరిణామంతో వర్మ తీవ్ర అసంతృప్తితో ఉన్నాడంటూ వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో, వర్మ పిఠాపురంలో కార్యకర్తలతో కీలక సమావేశం నిర్వహించారు. తనకు ఎమ్మెల్సీ దక్కకపోవడంపై కార్యకర్తలకు వివరించారు. టీడీపీతో తన ప్రస్థానం 23 ఏళ్లుగా కొనసాగుతోందని... టీడీపీ చీఫ్, సీఎం చంద్రబాబుతో అనేక అంశాలపై పనిచేశానని తెలిపారు. చంద్రబాబు, నారా లోకేశ్
ఆదేశాలే తనకు, తన కుటుంబానికి, పిఠాపురం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలకు శిరోధార్యమని అన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని వర్మ పేర్కొన్నారు.
రాజకీయాల్లో కొన్ని రకాల ఇబ్బందులు ఉంటాయని... నియోజకవర్గస్థాయిలోనే పదవుల పంపకం అంటే ఎంతో కష్టంతో కూడుకున్న పని అని, అదే రాష్ట్రస్థాయిలో పదవులు పంపకం చేయాలంటే ఎన్ని ఇబ్బందులు ఉంటాయో తనకు తెలుసని అన్నారు. ఆ పరిస్థితులను అర్థం చేసుకున్నానని తెలిపారు.

## నేడు 'పాపులేషన్ డైనమిక్స్ అండ్ డెవలప్‌మెంట్'పై సదస్సు

- మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. జాతీయ, అంతర్జాతీయ నిపుణులు ఈ సదస్సులో పాల్గొని జనాభా నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చించనున్నారు. కార్యక్రమం అనంతరం ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో నిర్మించిన సీవీ రామన్, గంగ హాస్టల్ భవనాలను చంద్రబాబు ప్రారంభించనున్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్లు.. హాజరైన రేవంత్, మంత్రులు

- మొదటి పేజి తరువాయి

దాఖలు చేసేందుకు గడువు ముగియనుండగా.. ఒక్క రోజు ముందు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించింది. దీంతో సోమవారం (మార్చి 10) కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మార్చి 20న ఎన్నికలు జరగనున్నాయి. 2025 మార్చి 29తో ఎమ్మెల్యే కోటాలోని 5 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్న విషయం తెలిసిందే.

**అనూహ్యంగా రాములమ్మ పేరు**

అసెంబ్లీలో ప్రస్తుతమున్న ఎమ్మెల్యేల బలం ప్రకారం కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీ సీట్లు దక్కనున్నాయి. అయితే పొత్తులో భాగంగా ఒక ఎమ్మెల్సీ సీటును సీపీఐకి కేటాయించింది. ఒక్క ఎమ్మెల్సీకి 21 మంది ఎమ్మెల్యేల ఓట్లు అవసరం. ఇదిలా ఉంటే.. ఎమ్మెల్సీ టికెట్ మాజీ ఎంపీ విజయశాంతికి దక్కడం చర్చనీయాంశంగా మారింది. తొలి నుంచి ఎమ్మెల్సీ రేసులో రాములమ్మ పేరు లేదు. చివర్లో అనూహ్యంగా ఆమె పేరు తెరపైకి వచ్చింది. విజయ శాంతి నేరుగా ఢిల్లీలోనే పార్టీ అగ్రనేతలతో చర్చలు జరిపి ఎమ్మెల్సీ టికెట్ సాధించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కోసం టికెట్ త్యాగం చేసిన వారికి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలో పార్టీ హైకమాండ్ ప్రియారిటీ ఇచ్చింది. పార్టీ ఆదేశాల మేరకు అద్దంకి దయాకర్ తుంగతుర్తి అసెంబ్లీ టికెట్ వదులుకోగా.. విజయ శాంతి మెదక్ ఎంపీ టికెట్ రేసు నుంచి తప్పుకున్నారు. ఈ క్రమంలోనే వీరి త్యాగాలను గుర్తించిన అధిష్టానం.. ఎమ్మెల్సీగా చాన్స్ ఇచ్చింది.

## వాస్తవాలు మాట్లాడితే అంత ఉలికెందుకు.

- కాంగ్రెస్ పాలనలో సచివాలయం ముందు కాంట్రాక్టర్లు ఆందోళన చేసిన విషయం వాస్తవం కాదా.
- విమర్శించే ముందు స్థాయిని బట్టి విమర్శించడం నేర్చుకోవాలి.
- ప్రకటన ఇచ్చిన కాంగ్రెస్ యువజన నాయకులు అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 10,** భద్రాచలంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పై తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశాడని పత్రికా ముఖంగా ఖండించిన కాంగ్రెస్ యువజన నాయకులు స్థాయి ని బట్టి మాట్లాడాలని బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు మురాల డానియల్ ప్రదీప్ హితవు పలికారు.. వాస్తవాలు తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయడం తెలియకుండా మాట్లాడటం తాత మధు నైజం కాదని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టర్లు సచివాలయం ముందు వారి బిల్లుల కోసం ఆందోళన చేసిన వాస్తవం కాదా. కాంగ్రెస్ పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండి ప్రజలకు సంక్షేమ పథకాలు అందక 420 హామీలు అమలు చేయక ఇబ్బందులు పడుతూ అభివృద్ధి ని పదేళ్లు వెనక్కినెట్టి పాత తెలంగాణ పరిస్థితిని తీసుకు వచ్చింది నేటి కాంగ్రెస్ పాలన కాదా అన్నారు.. ప్రభుత్వంలో ఉన్నపుడు ప్రజల సమస్యలు పరిష్కరించాలి తప్ప. ప్రతిపక్ష నాయకుల పై అవాకులు చావాకులు పేలటం కరెక్ట్ కాదు అని అన్నారు...

## రైతన్నకు తోడ్పాటుగా నిలిచిన కాంగ్రెస్ సర్కార్.

- రైతుబాంధవుడిగా, రైతన్నకు చేయూతగా "ఎమ్మెల్యే పాయం కృషి"
- సీతారామప్రాజెక్టు నుండి దోమలవాగుకు నీరు విడుదల.
- సుమారు 500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు శ్రీకారం.
- బూర్గంపహాడ్ పరిధిలోని సదురు రైతాంగం విజ్ఞప్తిమేరకు....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 10,**
సాగునీటి రంగంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకే తలమానికమైన సీతారామ ప్రాజెక్టు నుండి బూర్గంపహాడ్ మండల పరిధిలోని దోమల వాగుకు నీటిని తరలించి తద్వారా మండల పరిధిలోని సుమారు 500 ఎకరాలకు సాగునీరు అందించే బహూత్తర కార్యక్రమానికి శ్రీకారంచుడుతూ సంబధిత ఇరిగేషన్ అధికారులు, స్థానిక మండల నాయకులు మరియు రైతుల సమన్వయంతో అత్యాధునిక మోటర్ల వినియోగంతో నీటిని విడుదలచేస్తూ రైతన్నల చిరకాల ఆకాంక్షను నెరవేర్చేందుకు తానే ఓ రైతుభాంధవుడిగా, అపరభగీరధుడిగా నిలుస్తూ నేడు దోమలవాగుకు నీటిని విడుదలచేసేందుకు కృషిచేస్తున్న ఎమ్మెల్యే పాయం కృషి, రైతుల చిత్తశుద్ధి పై అభినందనలు తెలుపుతూ హర్షంవ్యక్తంచేస్తున్న మండల రైతాంగం మరియు మండల ప్రజానీకం...!!
ఈ కార్యక్రమంలో నీటి పారుదల సంబధిత శాఖ సీఈ శ్రీనివాస్ రెడ్డి ,ఈఈ తెల్లం వెంకటేశ్వర్లు ,డీఈ శ్రీనివాస్, ఏఈ గణేష్ , మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు, మండల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ శ్రేణులు, స్థానిక రైతులు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 34వ వార్డు గ్రామ పండగకు వాసుపల్లి రూ.5 వేలు ఆర్థిక సాయం



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 10 :** దక్షిణంలో పండగ అయినా కార్యమైన ముందుగా గుర్తొచ్చేది వాసుపల్లి గణేష్ కుమార్ సేవా కార్యక్రమాలు. దీనిలో భాగంగానే జీవీఎంసీ 34వ వార్డులో గ్రామ పండుగకు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆసీలమెట్ట కార్యాలయంలో 34వ వార్డు వైఎస్ఆర్సీపి నేతల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులకు రూ. 5 వేలు రూపాయలు నగదును స్వయంగా వాసుపల్లి గణేష్ కుమార్ అందజేశారు. ప్రజల కష్టమేనా, నేతల అవసరమైన సమస్యలకైనా సొంత నిధులతో చేయూతనందిస్తున్నారు. అధికారంలో లేకున్నా తన ప్రజలకు అండగా వాసుపల్లి గణేష్ కుమార్ సేవా కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. జగనన్న ఆశయాలతో మదర్ తెరిసా రోల్ మోడల్ గా అంబేద్కర్ అడుగుజాడల్లో తన జీవితాంతం ప్రజా సేవలోనే ఉంటానని వాసుపల్లి గణేష్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సి పి విశాఖ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్, జిల్లా కార్యదర్శి ఆది విష్ణు రెడ్డి, సౌత్ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు సువార్త రాజు, ఎర్రినమ్మ తల్లి గుడి చైర్మన్ లండ రమణ, 35వ వార్డ్ అధ్యక్షులు అలుపన కనకా రెడ్డి , లింగం శ్రీను, అరుగుల రాజు, బోర శ్రీనివాస్ రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# లండన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన డా" గోళ్ల భూపతి రావు డా" కృష్ణ చైతన్య.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 10,**సామాజిక సేవ ఆధ్యాత్మిక రంగంలో తమకంటూ ప్రత్యేకమైన గుర్తింపు పొందారు. వీరి గుర్తింపును వీరి యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అందులో భాగంగానే లండన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించి తమకంటూ ఒక ప్రత్యేకమైన పేజీని నిలుపుకున్నారు హరిత మిత్ర లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు మరియు డాక్టర్ కృష్ణ చైతన్య లండన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన లయన్ డా. గోళ్ళ భూపతి రావు, డా .కృష్ణ చైతన్య లను ఆదివారం భద్రాచలం లో గోవింద కల్ప వృక్ష నరసింహ సన్నిధి లో జరిగిన ఎల్. సి. ఇ.ఎఫ్ ఫౌండేషన్ ఒంగోలు వారి సౌజన్యం తో జరిగిన ఆధ్యాత్మిక సాంస్కృతిక సేవా కార్యక్రమాల్లో విశేష ప్రతిభ కనబరిచిన భద్రాచల ప్రముఖులు హరితమిత్ర లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు మరియు డాక్టర్ కృష్ణ చైతన్య లకు లండన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించి నందుకు పలువురు సామాజికవేత్తలు సంఘ సంస్కర్తలు ఆధ్యాత్మిక సేవ బంధువులు అభినందించారు. ప్రతి ఒక్కరూ డాక్టర్ కృష్ణ చైతన్య మరియు హరిత మిత్ర లయన్ గోళ్ళ భూపతి రావు వంటి ఆలోచన విధానం కలిగిన వారు సమాజానికి ఒక ఆధ్యాత్మిక మైనటువంటి విలువలను తెలియ చెప్పాలి అనే సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కొనియాడారు. ధర్మవంతమైన ఆలోచన విధానం నేటి యువతరానికి ఎంతో అవసరమని అటువంటి యువతకు కూడా పర్యావరణ పట్ల అవగాహన కల్పిస్తూ ఎందరికో మార్గదర్శకంగా నిలిచారని యెల్. సి.ఇ.యఫ్ ఫౌండేషన్ నిర్వాహకులు భుచ్చేస్వర రావు మరియు వారి సభ్యులు అభినందించారు , వీరి సేవలు మరెందరి కో స్ఫూర్తిదాయకంగా ఉంటాయని అభినందిస్తూ హరిత మిత్ర లయన్ డాక్టర్ గోళ్ల భూపతి రావు మరియు డా . కృష్ణ చైతన్య.లను ఘనంగా సన్మానించారు పూలతో సత్కరించి కిరీటి దారణ చేశారు అంతేకాకుండా వీరితో పాటు సేవా సాంస్కృతిక రంగాలలో ప్రతిభ కనబరిచి జాతీయ పురస్కారం అందుకున్న భద్రాద్రి ప్రముఖులు బిర్రు సుధాకర్ సమాజసేవ, లకవాటు వేంకటేశ్వర్లు ప్రజాసేవ ,చంద్రశేఖర్ పర్యావరణం, రాజశేఖర్ పర్యావరణం, భూషణ్ రావు సమాజసేవ , తిరుమల రావు పర్యావరణం, రఫీ ఆర్ట్ ఆఫ్ లివింగ్, తాతోలు దుర్గా చారి సాహిత్యం కడలి నాగరాజు సమాజసేవ కు లకు జాతీయ సేవరత్న అవార్డ్స్ మరియు కూచిపూడి రంగంలో ప్రతిభ చూపిన నాట్య గురువు కుమారి జయ మాధురి వారి శిష్య బృందంనకు పురస్కారాలు. అలాగే వివిధ ప్రాంతాల నుండి కూచిపూడి భరత నాట్యం కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారు లకు మేమేంటోలు పురస్కారాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో మాధవ రావు,శ్రావణి, శ్రీలక్ష్మి , ఆకివేటి సరోజీ మరియు నజీర్ అహమ్మద్ పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయండి:కందుల నాగరాజు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 10 :** పిఠాపురంలో ఈనెల 14న నిర్వహించనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు పిలుపు ఇచ్చారు. రాజమండ్రి సిటీ శ్రీకన్య ఫంక్షన్ హాలులో రాజ మహేంద్ర వరం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు భోగ వల్ల ప్రసాద్ , కందుల నాగరాజు ఆధ్వర్యంలో హలో రాజమండ్రి-చలో పిఠాపురం అనే కార్యక్రమం జరిగింది.
ఈ సందర్భంగా మార్చి 14న జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభకు సంబంధించి పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం కందుల నాగరాజు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న సేవలను దేశవ్యాప్తంగా కొనియాడుతున్నారని వెల్లడించారు.తన సొంత నిధులతో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతో మందికి స్ఫూర్తిదాతగా నిలిచారని పేర్కొన్నారు.సినిమాలలో వచ్చే కోట్లాది రూపాయల రెమ్యూనరేషన్ వదులుకొని పేద ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పంతో, తప్పు చేసే వారిని ప్రశ్నించాలనే తత్వంతో జనసేన పార్టీ ఆవిర్భవించిందని చెప్పారు. ఈనెల 14 పిఠాపురంలో జరిగే పార్టీ ఆవిర్భావ సభకు లక్షలాదిమంది జనసైనికులు వీర మహిళలు పాల్గొనే అవకాశం ఉన్న దృష్ట్యా అందరూ క్షేమంగా వచ్చి క్షేమంగా తిరిగి వెళ్లాలని పవన్ కళ్యాణ్ చెప్పడం జరిగిందన్నారు.ఈ సభను విజయవంతం చేయాలని నాగరాజు కోరారు.ఈ కార్యక్రమంలో రాజమండ్రి సిటీ ఇన్చార్జి అత్తి సత్యనారాయణ, రాజమండ్రి పార్లమెంటు సమన్వయకర్త వై. శ్రీనివాస్, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు ఏ.ఎన్.వి.ఎస్ రామచంద్రరావు, టూరిజం బోర్డు కార్పొరేషన్ డైరెక్టర్ గంటా స్వరూప, నిడదవోలు టీడీపీ, జనసేన కమిటీ సమన్వయకర్త పాల వీరాస్వామి జనసేన జిల్లా జాయింట్ సెక్రటరీ వైవీడీ ప్రసాద్ లు, 200 మంది వీర సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్ ను అందజేసిన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 10 :** దక్షిణ నియోజకవర్గం కు చెందిన దుర్గారావు కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన 41048/- (నలభై ఒక వెయ్యి నలభై ఎనిమిది రూపాయల) చెక్ ను దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని, సి ఎం ఆర్ ఎఫ్ ద్వారా బాధిత కుంటుంబానికి సహాయం అందించి వారికీ చేయూత నివ్వడం కూటమి ప్రభుత్వానికే చెల్లిందని పేర్కొన్నారు. ప్రతి కష్టంలో తోడుగా వుంటానని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు వార్డ్ అధ్యక్షులు, వీర మహిళలు, జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన యువతి ఆచూకీ కనిపెట్టి కుటుంబ సభ్యులకు అప్పగించిన ఎం.వీ.పీ పోలీసులు




**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 10 :** ఎం.వీ.పీ పోలీస్ స్టేషన్ కు ఒక యువతి తప్పిపోయినట్లు ఫిర్యాదు రావడంతో వెంటనే స్పందించి, సదరు యువతి కోసం తీవ్రంగా గాలించి, ఆమె ఆచూకీ కనిపెట్టి సదరు యువతి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించడం జరిగింది. డా. శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఎం.వీ.పీ పోలీస్ స్టేషన్ సిబ్బందిని అభినందించారు.

## 35వ వార్డు పరిధిలో ఉన్న పలు సమస్యలపై జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ కి వినతి పత్రం అందజేస్తున్న విల్లూరి



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 10 :** విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు పరిధిలో ఉన్న పలు సమస్యలపై జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ కి 35 వ వార్డు జీవీఎంసీ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబెర్ విల్లూరి భాస్కరరావు కలిసి రోడ్లు కాలువలు పునర్నిర్మాణం అభివృద్ధి కార్యక్రమాలు పై ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం చుట్టు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.

## నిరాశ్రయుల వసతి గృహాన్ని జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబెర్స్ పర్యవేక్షణ



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 10 :** విశాఖ జీవీఎంసీ వారి అనుసంధానంతో నడపబడుచున్న నిరాశ్రయుల వసతి గృహాన్ని జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబెర్స్ పర్యవేక్షించడం జరిగినది కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ నిరాశ్రయులను యోగక్షేమాలు అడిగి సదుపాయాలన్నీ చక్కగా ఉన్నాయా లేవా అని తెలుసుకోవడం జరిగింది కార్యక్రమంలో పిడి యూసీడీ సత్యవేణి ఏపిడి పద్మావతి మరియు పిడియూసిడి విభాగం అధికారులు జీవీఎంసీ యంత్రాంగం పాల్గొనడం జరిగింది.

# ఏఐతో విద్యాబోధన విద్యార్థుల పాలిట వరం.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 10,** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) తో విద్యాబోధన విద్యార్థుల కు వరంగా మారనున్నదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం బూర్గంపాడు మండలం అంజనాపురం ఎంపీపీ ఎస్ పాఠశాలల్లో ఏఐతో విద్యా బోధన తరగతులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల అభ్యాసన మరింత ఆకర్షణీయంగా, ఇంట్రాక్టివ్ గా నిర్వహించటాని కి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెరుగ్గా సహకరిస్తుందన్నారు. దీంతో విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తూ.. అందుకు తగినట్లు అభ్యాస కృత్యాలు జనరేట్ చేయడంతో విద్యాభ్యాసం పట్ల పిల్లల్లో మరింత ఉత్సాహం పెంచేలా బోధన చేయవచ్చు అన్నారు. విద్యార్థుల కంప్యూటర్ ల్యాబ్ లో కలెక్టర్ ముచ్చటిస్తూ చిన్నారులకు ఉత్సాహమే ప్రేరణగా ఆధారిత విద్యాబోధనను జిల్లాలో ప్రారంభించామన్నారు. కనుక పిల్లలందరూ నిరంతరంగా ప్రతిరోజు కంప్యూటర్ ల్యాబ్ ను వినియోగించాలని అన్నారు. బూర్గంపాడు మండలంలో అంజనాపురం, మొరంపల్లి బంజారా, బూర్గంపాడు 2, నాగినేని ప్రోలు మరియు సారపాక లోని గాంధీనగర్ పాఠశా లలో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఏఐ ఆధారిత బోధన లో భాగంగా మండలం నుంచి ఒక ఉపాధ్యాయుని హైదరాబాదుకు ఏఐ విద్యా బోధనలో శిక్షణకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏఐ ఆధారిత విద్య బోధనలో ఉపాధ్యాయుల తీరును సంబంధిత ఎంఈఓ లు పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని రోజువారీగా సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

**అనంతరం కలెక్టర్ బూర్గంపాడు ఆశ్రమ పాఠశాల మరియు కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.**

సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లోని తరగతి గదులు, మరుగుదొడ్లు, కిషన్ షెడ్ పాఠశాల ఆవరణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న విద్యా తరగతులను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థుల కు పుస్తక పఠనంలో ఉన్న నైపుణ్యాన్ని హిందీ పాఠ్యపుస్తకాన్ని చదివించి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూవారికి గల ఆసక్తి పాఠ శాలలో విద్యాబోధన, అమలు చేస్తున్న మెనూపై ఆరా తీశారు. విద్యార్థుల సం ఖ్య, పాఠశాలలో రోజు వారి అమలు చేస్తున్న మె నూ ప్రకారం, లెసన్ ప్రణాళికలు, టాయిలెట్స్ నిర్వ హణలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో చదవటానికి వీలుగా అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలని ఆదేశించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో నీరు నిల్వ లేకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కావలసిన ప్రణాళికలను రూపొందించి నివేదికలు అందజేయాలని అధికారులను ఆదేశించారు.

**మొరంపల్లి బంజర్ లో నూతన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి కలెక్టర్ స్థల పరిశీలన చేశారు.**

ఈ సందర్భంగా కలెక్టర్ మొరంపల్లి బంజరు లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థాపనకు వేపల గడ్డ బస్టాండ్ సమీపంలో సూచించిన నాలుగు ఎకరాల భూమిని పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేశారు. స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో కలెక్టర్ వెంట బూర్గంపాడు డిప్యూటీ తాసిల్దార్ నరేష్, బూర్గంపాడు ఎంఈఓ, పాఠశాలల సిబ్బంది మరియు విద్యార్థులు, మందిత అధికారులు పాల్గొన్నారు.

## బేబీ ప్రోడక్ట్స్ ఇప్పుడు విశాఖలో అందుబాటులో



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 10 :** బేబీ ప్రోడక్ట్స్ ఇవాళ విశాఖపట్నంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ స్టోర్‌లో నాణ్యమైన శిశు ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి. స్టోర్‌ను మహ్మద్ సాదిక్ (జనసేన ఉత్తరాంధ్ర కో-కన్వీనర్, మాజీ ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు) ప్రారంభించగా, 31వ కార్పొరేటర్ బిపిన్ జైన్ ముఖ్య అతిథిగా హాజరై మద్దతు తెలిపారు. కృష్ణ గౌతమ్ సొంతమైన ఈ స్టోర్, తల్లిదండ్రులకు నమ్మకమైన మరియు సులభమైన షాపింగ్ అనుభవాన్ని అందించే లక్ష్యంతో ప్రారంభించబడింది. బేబీ ప్రోడక్ట్స్ షాపును షాదీఖానా ఫంక్షన్ హాల్ కాంప్లెక్స్, 2వ షాప్, పాత పోస్టాఫీస్ సమీపం, విశాఖపట్నం - 01 వద్ద సందర్శించండి లేదా ఆన్లైన్లో ప్రత్యేక ఆఫర్లను పొందండి.

## కె.జి.హెచ్. నర్సింగ్ విద్యార్థులకు క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రామ్



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 10 :** విశాఖ నగరంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్లో నర్సింగ్ విద్యార్థులకు క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి.డి.బాబు పాల్గొని, విద్యార్థులకు భద్రత, చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రైమ్ అవేర్నెస్ పై ముఖ్యమైన అంశాలను వివరించారు. ఆన్లైన్ మోసాలు, సైబర్ వేధింపుల గురించి అవగాహన కల్పించి, ఏవైనా అనుమానాస్పదమైన సంఘటనలు ఎదురైతే పోలీసులకు తెలియ జేయాలన్నారు. శారీరక హక్కులు, రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే తక్షణమే తల్లి దండ్రులు, గురువులు లేదా పోలీసులకు సమాచారం అందించాల న్నారు. విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తును మెరుగుపరుచు కోవాలని, తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, అవి జీవితాన్ని నాశనం చేస్తాయని హెచ్చరించారు. రాగింగ్ను పూర్తిగా అరికట్టేం దుకు చర్యలు తీసుకుంటున్నామని, రాగింగ్ బాధితులు పోలీసు లకు లేదా కళాశాల అధికారులకు వెంటనే సమాచారం అందించా లని సూచించారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఎదురైతే, భయ పడకుండా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జి.డి. బాబు గారి సంప్రదించవచ్చు అని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పోలీసు అధికారులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఆర్పి కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



**మార్చ్ 10 ( సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల్ మక్కారాజపేట ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు సిఆర్పి లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చందాయ్ పేట గ్రామానికి చెందిన ఎర్ర శ్రీనివాస్, జైత్రం తాండకు చెందిన మాలోత్ శ్రీనివాస్ నాయక్, లకు రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులు వివిధ మండలాల్లో రూపాయలను సేకరించారు, అట్టి రూపాయల చెక్కులను నేడు జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ చేతుల మీదగా ఆ కుటుంబాలకు 12 లక్షల చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ జ్యోతి, సుదర్శన మూర్తి, మండల విద్యాధికారి నీరజ, రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, శేషాద్రి, సంపత్, రాజు, చల్ల లక్ష్మణ్, పాల్గొన్నారు

## అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలువన్ టౌన్ సిఐ జీడీ బాబు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 10 :** అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విశాఖ వన్ టౌన్ సిఐ జి.డి. బాబు హెచ్చరించారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ జిడి బాబు మాట్లాడుతూ ఏదైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే లేదా అసాం ఘిక కార్యకలాపాల్లో పాల్గొనే వ్యక్తులపై పిడి యాక్ట్ వంటి చట్టాలను ప్రయోగించి, అవసరమైన వారిని జైలుకు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పౌరుల భద్రతకు ముప్పుగా మారే అసాం ఘిక వ్యక్తులపై రౌడీ షీట్లు నమోదు చేసి, అవసరమైనంతవరకు కఠిన చర్యలు అమలు చేస్తామని హెచ్చరించారు. నగర ప్రజలు శాంతి భద్రతలకు భంగం కలిగించే అనుమానిత కార్యకలాపాల గురించి తక్ష ణమే పోలీసులకు సమాచారం అందించా లని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గా అప్ గ్రేడ్ చేయాలి.



- మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు.
- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన సిపిఐఎం బృందం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 10,** నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం లో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు కోరారు. సోమవారం మీడియం బాబురావు నేతృత్వంలో సిపిఐఎం బృందం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయం పై ఆరా తీశారు అనంతరం ఆసుపత్రి సమస్యలపై ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణా తో మాట్లాడి అస్పత్రిలో కావలసిన ఎక్యుమెంట్స్ సిబ్బంది కొరత తదితరు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ మీడియం బాబురావు మాట్లాడుతూ భద్రాచలం ఆసుపత్రి నాలుగు రాష్ట్రాల అంతర్రాష్ట్ర ఆసుపత్రిగా ఉన్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్గడ్ , తెలంగాణ, రాష్ట్ర నలుమూలల నుండి ముఖ్యంగా గిరిజన ప్రాంతమైనందున ఎక్కువ మంది గిరిజనులు పేదలు బలహీన వర్గాలకు సంబంధించిన వారు ఈ ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు. గతంలో ఈ హాస్పటల్ కేవలం 30 పడకలతో నిర్మించి ఉండగా ఆనాడు ఎమ్మెల్యేగా పనిచేసి నటువంటి కుంజా బుజ్జి దానిని వంద పడకల ఆసుపత్రిగా రూపొందించారని ఆ తరువాత తాను ఎంపీగా పనిచేసిన కాలంలో తన నిధులతో ఐసీయూ బ్లాక్ నీ ఏర్పాటు చేయటం జరిగినదని 20 14 తర్వాత ఎమ్మెల్యేగా గెలుపొంది నటువంటి సున్నం రాజయ్య పట్టుబట్టి 200 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయించడం జరిగినదని గుర్తు చేశారు. భద్రాచలం ఏరియా హాస్పిటల్ అంటే రాష్ట్రంలోనే పేరు ప్రతిష్టలు గలదని అనేక అవార్డులు రివార్డులు తెచ్చుకుని మంచి పేరు ప్రతిష్టలు పొందిన ఈ హాస్పటల్లో నేడు ఉన్న పరిస్థితులు చూస్తే దయనీయంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆసుపత్రిలో ఉండవలసిన డాక్టర్లు 37 మందికి గాను కేవలం ఆరుగురు మాత్రమే ఉన్నారని సివిల్ సర్జన్లు అలాగే సర్జన్స్ 9 మంది గాను ముగ్గురే ఉన్నారని అలాగే ఇతర సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో లేదని స్టాఫ్ నర్సులతోపాటు భాగాల్లో పనిచేసే స్టాఫ్ లేకపోవటం వల్ల అనేకమైనటువంటి పరికరాలు నిరుపయోగంగా పడి ఉన్నాయని అన్నారు. ఈ హాస్పిటల్ కి ప్రతిరోజు 500 మంది తగ్గకుండా ఓపి రోగులు వస్తుంటారని అలాగే నెలకు 1500 నుంచి 1600 మంది ఇన్ పేషెంట్లుగా ఉంటున్నారని పదిమంది ఐసీయూలో ఉండే అవకాశం ,ఎన్ఆర్సి సెంటర్, ఇతర ఎక్స్రే ల్యాబ్లు, అనేకమైనటువంటి సదుపాయాలు ఉన్నప్పటికీ తగిన శానిటరీ సిబ్బంది గాని పేషెంట్ కేర్ సిబ్బంది గానీ ఇతర విభాగాల్లో పనిచేసే స్పెషలిస్టు డాక్టర్ గాని లేకపోవడం వలన కేవలం ఓపి కి మాత్రమే పరిమితం అవుతున్నదని తెలిపారు. సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం వల్ల అనేకమంది ఇతర ప్రాంతాల ఆసుపత్రికి ,ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్ళటం జరుగుతున్నదని కావున ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, ఎంపీ బలరాం నాయక్ ఈ ఆసుపత్రి పై దృష్టి పెట్టి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. హాస్పిటల్ లో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మరియు తెలంగాణ వైద్య విధాన పరిషత్ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ దృష్టికి లేఖలు రాసి అనంతరం వారిని స్వయంగా కలిసి ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మీడియం బాబురావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు, వైవి రామారావు, పి సంతోష్ ,పట్టణ కమిటీ సభ్యులు, ధనకొండ రాఘవయ్య భూ పేందర్, మరియు రవి తదితరులు పాల్గొన్నారు

# ఎర్నిమాంబకు ప్రత్యేక పూజలు

**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 10 :** కాన్వెంటు కూడలిలో వెలసిన ఎర్ని మాంబ అమ్మవారి ఆలయం ఆదివారం భక్తు లతో కిటకిటలాడింది. ఈవో డీవీఎస్ సురేష్ బాబు నేతృత్వంలో ఆలయ అర్చకులు పులఖండం శ్రీకాంత్ శర్మ ఉదయం నుంచి అమ్మవారికి కుంకుమ పూజలు, విశేషార్చనలు, అభిషే కాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రత్యేక ఉచిత దర్శనాలతో పాటు రూ. 10, రూ. 50 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. భక్తుల మౌలిక వసతులపై ఈవో సురేష్బాబా ప్రత్యేక చర్యలు చేపట్టారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సిబ్బంది రామకృష్ణ, ప్రసాద్, ట్రస్టు సభ్యులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు భక్తుల సౌకర్యాలు పర్యవేక్షించారు.



# సమాజ సేవకుడికి ఆత్మీయ పురస్కారం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 10,** భద్రాచలం పట్టణంలోని జెడి ఫౌండేషన్ లో మెంబర్గా మరియు గ్రీన్ భద్రాద్రి లో పి ఆర్ ఓగా సేవలందిస్తూ కరోనా టైంలో జెడి ఫౌండేషన్ తరపున యాచకులకు ఉదయం సాయంత్రం భోజనం సర్వీస్ చేశాడు. మరియు రోడ్డు పక్కన గాని భద్రాచలం చుట్టుపక్కల గాని ఎవరైనా యాచకులు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారని ఆయనకు తెలపగానే హుటా హుటిన వెళ్లి వారికి కావలసిన సహాయం అందజేస్తాడు. మరియు ఎంతోమందిని కూనవరం రోడ్డులో ఉన్నటువంటి సరోజిని వృద్ధాశ్రమంలో చేర్పించినాడు. కరోనా టైంలో జెడి ఫౌండేషన్ తరపున చాలామందికి కరోనా వచ్చి తగ్గిపోయిన తర్వాత వారికి శ్వాస అందని పక్షంలో జెడి ఫౌండేషన్ వారి కాన్సన్ట్రేషన్ అందజేసే ఎంతోమందికి ఆదర్శంగా నిలిచినాడు. కొంతమంది చనిపోయిన వ్యక్తులు వారికి కనీసం దహన సంస్కారాలు కూడా డబ్బులు లేవని తెలిసినప్పుడు భద్రాచలంలో ఉన్న కొంత మంది ప్రముఖుల దగ్గర నుంచి డబ్బులు ఇప్పించినాడు. ఇలా ఎంతోమందికి సేవ చేస్తున్నందున రాత్రి భద్రాచలంలో ఉన్నటువంటి శ్రీ నృసింహ సేవా వాహిని వారి ఆలయంలో ఈయన సేవలు గుర్తించిన ఎల్. సి. ఈ. ఎఫ్. ఫౌండేషన్ ఒంగోలు వారు జాతీయ సేవా రత్న పురస్కారం అందజేసినారు. యొక్క అవార్డు తీసుకున్న నాగరాజు నా సేవలు గుర్తించి ఒంగోలు వారు నాకు జాతీయ సేవా రత్న ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపాడు.ఈ యొక్క అవార్డు రావడానికి జెడి ఫౌండేషన్ వ్యవస్థాపకులు జెడి లక్ష్మీనారాయణ, కంభంపాటి సురేష్, మురళీమోహన్ కుమార్, అంబికా మొబైల్ సురేష్ మరియు వారి టీం కి కృతజ్ఞతలు తెలిపినాడు.

# ఫోక్సో కేసులో ఐదేళ్ల జైలుశిక్ష



**జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి,**

మార్చ్ 10 ( సి.కె న్యూస్) చేగుంట :మెదక్ జిల్లా చేగుంట : ఫోక్సో కేసులో ఐదు సంవత్సరాలు జైలుశిక్ష 30 వేల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. చేగుంట మండలం చిట్టోజీపల్లి గ్రామానికి చెందిన చల్మెడ సురేష్ అనే వ్యక్తి ఒక అమ్మాయి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినందున 2018 జనవరి నెలలో కేసు నమోదు అయ్యింది. ఈ కేసు పూర్తి విచారణ తరువాత పోలీసులు సమర్పించిన ఆధారాలతో సోమవారం నాడు జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద నేరస్థునికి ఐదేళ్ల జైలుశిక్షతో పాటు 30 వేల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ముగ్గురు లబ్ధిదారుల ఇళ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం.

- ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే పాయం.
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి ఘన స్వాగతం పలికిన రేగళ్ల గ్రామ పంచాయతీ ప్రజాలు..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 10,కరకగూడెం మండలం రేగళ్ల గ్రామం మద్దెలగూడెం గ్రామం లో ఇటీవల ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుల్లో కొమరం వెంకటేశ్వర్లు ,సనప అశ్విని , పిజ్జా నాగేశ్వరరావు సొంత స్థానాలలో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం రేగళ్ల గ్రామంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు మోడల్ హౌస్ రాష్ట్ర ప్రభుత్వం పేదల పాలిట వరంగా రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల గురించి ఆలోచిస్తుందని ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని భరోసా ఇచ్చిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ యొక్క కార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ ,కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అడవి పంది దాడిలో గాయపడిన గిరిజన యువకుడికి మెరుగైన వైద్య సౌకర్యం అందజేయాలి.

- ఐటిడిఏ పిఓ రాహుల్ కి వినతి పత్రం అందజేసిన సామాజిక కార్యకర్త నాగుల జ్యోతి.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 10, సోమవారం అడవిలో తునికిపండ్ల సేకరణకు వెళ్లి అడవి పంది దాడిలో తీవ్రంగా గాయపడిన మణుగూరు మండలం బుగ్గ గ్రామస్తుడు గిరిజన యువకుడు కొమరం సూరిబాబుకు ప్రభుత్వం మెరుగైన వైద్య సౌకర్యం అందజేయాలని తన ప్రాణాలను కాపాడాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త నాగుల జ్యోతి సోమవారం నాడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం లో నిర్వహించిన ప్రజా దర్బార్ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ (ఐఏఎస్)కి వినతి పత్రం అందజేసినట్లు నాగుల జ్యోతి విలేకరులకు తెలిపారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే పిఓ ని కలిసి సమస్యను వివరించారని వారు కూడా సానుకూలంగా స్పందించారని ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య సౌకర్యాలు అందుతున్నాయని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేస్తూనే సూరిబాబుకు మెరుగైన వైద్యం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారని ఆమె తెలిపారు.

# మహిళలకు మనదేశంలో అంత ప్రాధాన్యత ఉంది.

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 10, మహిళ అనేది జీవితంలో మూడు దశలని పుట్టినప్పుడు చిన్న పాపగా యవ్వనములో అమ్మాయిగా, పెళ్లయినప్పుడు శ్రీమతిగా అనురాగాన్ని పంచే చెలిగా ఆత్మీయతను కురిపించే భార్యగా మహిళలకు మనదేశంలో అంత ప్రాధాన్యత ఉందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసిన అనంతరం శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మాట్లాడుతూ మహిళలు జీవితం బాల్యం నుండే ఎన్నో అవమానాలను ఎదుర్కొంటూ తన జీవితాన్ని కొనసాగిస్తూ ఉంటుందని, ఎన్ని బాధలు ఉన్నా ఎంతో ఓపికతో ఇటు తల్లిదండ్రులకు, తోబుట్టువులకు సమాధానాలు చెబుతూ తన జీవితాన్ని తన బాధ్యతను నెరవేరుస్తుందని అన్నారు. ఆడపిల్ల పుడుతుందని తల్లిదండ్రులు కూడా సరిగా పట్టించుకోకపోవడం మగ పిల్లలకు ఇచ్చే విలువ ఆడపిల్లలకి ఇవ్వకపోవడం అనేది ఒకప్పుడు ఉండేదని, కానీ ఇప్పుడు ప్రతి ఇల్లాలు తప్పనిసరిగా ఆడపిల్ల పుట్టాలని కోరుకుంటున్నారని, మగవారికి దీటుగా ప్రతి రంగంలో మహిళలు ముందంజలో ఉన్నారని, చదువు విషయంలో కానీ, ఉద్యోగాలపరంగా గాని మహిళలు ఎంతో సహనంతో తమ విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వాలు మహిళా సాధికారత దిశగా అనేక రకాల ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారని అన్నారు. అందుకే సమాజంలో మహిళలను అబల కాదు సబల అని కీర్తిస్తూ ఉంటున్నారని, చదువుల తల్లి సరస్వతి స్త్రీ అని, స్త్రీని దేవతల చూడడం ఆమెని జాగ్రత్తగా కాపాడుకోవడం అనేది అనాదిగా మన రక్తంలోని జీర్ణించుకో పోయిందని అన్నారు.

అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా భిలాయిలో ఐఐటి రెండో సంవత్సరం చదువుతున్న సోయం వాసవి బాలికకు 50 వేల రూపాయల చెక్కు అందించారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు సన్మానం చేశారు. అనంతరం మహిళలు అధికారులకు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్ సి ఓ గురుకులం నాగార్జున రావు, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, ఏటీడీవో రాధమ్మ, డాక్టర్ ప్రవలిక, సాత్విక, ఎస్టీవో సుభద్ర, మాధవి, సంధ్యా, ప్రమీల బాయ్,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారం విద్యార్థినీ విద్యార్థులకు అందించాలి.

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 10,గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు చక్కటి విద్య బోధన మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారంతో తరగతి గదుల లో డ్యూయల్ డెస్క్ బల్లలు, గ్రీన్ బోర్డ్ స స్టీల్ వంట సామాగ్రి సరఫరా చేయడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. సోమవారం తన చాంబర్లో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేసే డ్యూయల్ డిస్క్ బల్లలు మరియు గ్రీన్ బోర్డ్స్, స్టీల్ వంట సామాగ్రికి సంబంధించిన టెండర్ ప్రక్రియ కమిటీ సభ్యుల సమక్షంలో ఆయన ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలకు డ్యూయల్ డిస్క్ బల్లలు, గ్రీన్ బోర్డ్స్, వంట సామాగ్రి సరఫరా చేయడానికి ఖమ్మం, మహబూబాబాద్, అదిలాబాద్ 03 మంది ఏజెన్సీ దారులు టెండర్లు దాఖలు చేశారని, టెండర్లలో చూపిన రేట్లు కాక అతి తక్కువ ధర కోడ్ చేసిన ఏజెన్సీలకు ఈ వస్తువులు సరఫరా చేయడానికి కమిటీ సభ్యుల సమక్షంలో ఆమోదించడం జరిగిందని, టెండర్ సమయంలో చూపిన శాంపిల్ ప్రకారము పాఠశాలలకు సరఫరా చేయాలని, నిబంధనలకు అతిక్రమించి వేరే వస్తువులు సరఫరా చేసినట్లు మా దృష్టికి వస్తే ఏజెన్సీలను రద్దు చేయడమే కాక శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, డి ఎం జి సి సి సమ్మయ్య,ఏటీడీఓ చంద్రమోహన్, రాధమ్మ, కొత్తపల్లి హెచ్ఎం నరసింహారావు, సిబ్బంది రమణ, అశోక్ మరియు వివిధ ఏజెన్సీదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం మధురానగర్‌లో దారుణం..!

- వ్యాపారంలో నష్టపోయిన దంపతులపై ప్రయివేట్ సైన్యం దాడి.
- బ్రాయిలర్ కోళ్ల వ్యాపారం కోసం కోటి 30 లక్షల అప్పు చేసిన దంపతులు.
- బర్డ్ ఫ్లూ ప్రభావంతో ఆర్థికంగా దెబ్బతిన్న వ్యాపారి.
- అప్పు ఇచ్చిన ఏఎస్ఐ రాజ్యానాయక్ మధ్యవర్తుల అఘాయిత్యాలు.
- ఇంటిని ఖాళీ చేయించేందుకు ప్రయివేట్ సైన్యం అరాచకం.
- మహిళపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తులు, ఇంట్లో లూటీ.
- - పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు - సీసీటీవీ ఫుటేజీ కీలకం.

సి కె న్యూస్ ప్రతినిధి

ఖమ్మం నగరంలోని మధురా నగర్‌లో ఓ వ్యాపార కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం వారిని కేవలం అప్పుల ఊబిలోనే కాదు, భౌతిక దాడుల బారిన పడే స్థితికి తీసుకువచ్చింది. తన బ్రాయిలర్ కోళ్ల వ్యాపారం కోసం కోటి 30 లక్షల అప్పు చేసిన నర్వనేని నరేష్, నైమిషా దంపతులు వ్యాపారంలో నష్టపోయి అప్పు తీర్చలేకపోయారు. అయితే, అప్పు ఇచ్చిన ఏఎస్ఐ రాజ్యానాయక్ తన ప్రయివేట్ సైన్యాన్ని ప్రయోగించి, ఇంటిని ఖాళీ చేయించేందుకు దౌర్జన్యాలకు దిగిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది.

**వివరాల్లోకి వెళ్తే...**

ఖమ్మం మధురా నగర్‌కు చెందిన నర్వనేని నరేష్, నైమిషా దంపతులు బ్రాయిలర్ కోళ్ల వ్యాపారం నిమిత్తం ఏఎస్ఐ ఆంగోత్ రాజ్యానాయక్ వద్ద నుంచి కోటి 30 లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నారు. అయితే, వ్యాపారంపై బర్డ్ ఫ్లూ ప్రభావం పడడంతో తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో అప్పు తిరిగి చెల్లించలేకపోవడంతో, రాజ్యానాయక్ తమ ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. కానీ, ఇది సరిపోదని భావించిన అతడు తన మధ్యవర్తులను రంగంలోకి దింపాడు. హైదరాబాద్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్ఐ రాజ్యానాయక్ తన అనుచరులను మధురా నగర్‌కు పంపించి, దంపతులను తీవ్రంగా వేధించడానికి ప్రేరేపించినట్లు ఆరోపణలు ఉన్నాయి.

**- ప్రయివేట్ సైన్యం అరాచకం**

ఇంటిని ఖాళీ చేయాలని దౌర్జన్యంగా బలవంత పెట్టేందుకు రాజ్యానాయక్ అనుచరులు నడుం బిగించారు. ఇదే క్రమంలో ఎనిమిది మంది వ్యక్తులు, ఇద్దరు మహిళలు ఇంట్లోకి ప్రవేశించి విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారు. మహిళను ఇంటి మొదటి అంతస్తు నుంచి బలవంతంగా ఈడ్చుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించిన దుండగులు, ఇంట్లో ఉన్న నగదు, బంగారం ఎత్తుకెళ్లారు.

**- బాధితుల గోడు - పోలీసులకు ఫిర్యాదు**

ఈ దాడి నుంచి హుటాహుటిన తప్పించుకున్న నర్వనేని దంపతులు వెంటనే పోలీసులను ఆశ్రయించారు. తమ ప్రాణాలకు ముప్పు ఉందని, దుండగుల బెదిరింపుల నుంచి రక్షణ కల్పించాలని కోరారు. ఈ దాడికి సంబంధించిన మొత్తం ఘటన సీసీటీవీ ఫుటేజీలో నమోదు కాగా, పోలీసులు దీనిని పరిశీలిస్తున్నారు.

**- పోలీసులపై ప్రశ్నలు - న్యాయం కోరుతున్న బాధితులు.**

స్వయంగా ఓ పోలీసు అధికారి అప్పు ఇచ్చి, తన పదవీ హోదా దుర్వినియోగం చేస్తూ బాధితులను వేధించడానికి ప్రయత్నించడం సంచలనంగా మారింది. ప్రభుత్వ ఉద్యోగి హోదాలో ఉన్న వ్యక్తి ఈ విధంగా ప్రైవేట్ సైన్యం ఏర్పాటు చేసుకుని బెదిరింపులకు దిగడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

న్యాయపరంగా తమకు రక్షణ కల్పించాలని, తగిన చర్యలు తీసుకోవాలని నర్వనేని దంపతులు పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనపై పోలీసు అధికారులు ఎలా స్పందిస్తారనే దానిపై అందరి దృష్టి నిలిచింది.

**- కేసు దర్యాప్తుపై ఉత్కంఠ**

ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఆధారాలు పోలీసుల చేతికి వెళ్లడంతో, దర్యాప్తు వేగంగా సాగే అవకాశముంది. ఏఎస్ఐ రాజ్యానాయక్ పాత్ర ఏమిటి? ప్రయివేట్ సైన్యంగా వ్యవహరించిన దుండగులెవరు? బాధితులకు న్యాయం జరిగేనా? అన్న ప్రశ్నలకు సమాధానాలు త్వరలోనే వెలువడనున్నాయి.



## బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ కు ఆర్థిక శుభాకాంక్షలు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 10. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్,మీడియాతో మాట్లాడుతూ.

యాదాద్రి భువనగిరి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గా ప్రజా నాయకులు,ప్రజా సేవకులు, ఉట్కూరు అశోక్ గౌడు కు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపినారు.

## బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ కు ఆర్థిక శుభాకాంక్షలు.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 10. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.

యాదాద్రి భువనగిరి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గా ప్రజా నాయకులు,ప్రజా సేవకులు, ఉట్కూరు అశోక్ గౌడు కు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపినారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలతో పాటు కేసులు.

అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 10,**మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయన తన సిబ్బంది తో కలిసి ప్రధాన రహదారి పై వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా పలు వాహనాలను ఆపి, వాహనాల పత్రాలను పరిశీలించారు. తాగి వాహనాలు నడుపుతున్న వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. రాంగ్ రూట్లో ప్రయాణాలు నేరమని , వాహనదారులు రాంగ్ రూట్లో దొరికితే కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు, వాహనాలు నడిపేటప్పుడు మెల్లగా వెళ్లాలని, అతి వేగంతో ప్రయాణిస్తే ప్రమాదాల బారిన పడిన కుటుంబ పరంగా,ఆర్థికపరంగా నష్టపోతార ని అన్నారు , వాహనాలు జాగ్రత్త గా నడిపి గమ్యం చేరుకోవాలని వాహనదారులకు సూచించారు. ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ టీ కార్పొరేషన్ రుణాలను వెంటనే మంజూరు చేయాలి

నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్




**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :** ఎస్ టీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయడంతో పాటు, కొత్త రుణాల కోసం షెడ్యూలు విడుదల చేయాలని ఎన్ బి ఎం ఐ జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక కీసర ఎన్ బి ఎం ఐ కార్యాలయంలో సోమవారం పలువురు ప్రముఖులను కలుసుకొని సంఘం బలోపేతం పై చర్చించారు.ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ ఎన్ బి ఎం ఐ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణా నాయక్, జాతీయ కార్యదర్శి రాజేష్ నాయక్, జిల్లా ఇన్ ఛార్జ్ ఆదేశాల మేరకు జిల్లాలో జాతీయ బంజారా మిషన్ ను బలోపేతం చేయడంతో పాటు, సంస్థాగత నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో పటిష్టం చేయడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులు ఐక్యతగా ఉంది కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల తరహా 12 శాతం రిజర్వేషన్లు పెంచుకునేలా కృషి చేయాలని కోరారు. అలాగే జిల్లాలో అర్హులైన గిరిజనులకు ఎస్ టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని, గతంలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ రుణాలు మంజూరు చేయడంతో పాటు కొత్త రుణాలు మంజూరు చేయడం కోసం షెడ్యూలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పేరుతో అర్హులైన దళిత గిరిజన కుటుంబానికి 12 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని, కానీ నేటి వరకు అమలు చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటితో పాటుగా అర్హులైన గిరిజన కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సురేందర్ నాయక్, అభిషేక్ రాథోడ్, ఎన్ బి ఎం ఐ నాయకులు పాల్గొన్నారు

# బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ కు ఆర్థిక శుభాకాంక్షలు.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 10.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వర్కుడు పెల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి ,మీడియాతో మాట్లాడుతూ. యాదాద్రి భువనగిరి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గా ప్రజా నాయకులు,ప్రజా సేవకులు, ఉట్కూరు అశోక్ గౌడు కు ఆర్థిక శు భాకాంక్షలు తెలిపినారు

# నియంతృత్వంపై పోరు

- జర్నలిస్టుల ఐక్యత చాటుతాం
- ఇండ్ల స్థలాల సాధనకు ఉద్యమం
- టీడబ్ల్యూజేఎఫ్ లో భారీగా చేరికలు
- సభ్యత్వ నమోదుకు భారీ స్పందన
- ఖమ్మంలో జర్నలిస్టుల బైక్ ర్యాలీ.. అంబేద్కర్ కు నివాళి



**ఖమ్మం: సీ కే న్యూస్ :** ఖమ్మంలో జర్నలిస్టులు కదం తొక్కారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సభ్యత్వ నమోదు సభకు విశేష స్పందన లభించింది. దాదాపు 300కు పైగా జర్నలిస్టులు తరలివచ్చి సభ్యత్వాలు నమోదు చేయించుకున్నారు. వివిధ జర్నలిస్టు యూనియన్ ల నుంచి టీడబ్ల్యూజేఎఫ్ లో పెద్ద సంఖ్యలో పాత్రికేయులు చేరారు. దీనికి ముందు ఖమ్మంలోని కాల్వొడ్డు జూబ్లీ క్లబ్ నుంచి రోటరీ నగర్ లోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జూబ్లీ క్లబ్ వద్ద ఈ ర్యాలీని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య జెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుంచి పాత బస్టాండ్ సెంటర్ మీదుగా జడ్పీ సెంటర్ కు ర్యాలీ చేరుకుంది. అక్కడున్న అంబేద్కర్ విగ్రహానికి జర్నలిస్టులు నివాళి అర్పించారు. తిరిగి ప్రారంభమైన మోటార్ బైక్ ర్యాలీ ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా రోటరీ నగర్ లోని సభాస్థలికి చేరుకుంది. సభా ప్రారంభానికి ముందు యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి జక్కంపూడి కృష్ణ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఇటీవల కాలంలో మృతి చెందిన జర్నలిస్టులకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండలరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు రాజశేఖర్, పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, గుడిగ రఘు, కోశాధికారి ఆర్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, టీడబ్ల్యూజేఎఫ్ లో నూతనంగా చేరిన సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, ఎగినాటి మాధవరావు, మానుకొండ రవి కిరణ్, కొత్త యాకేష్, కూరాకుల గోపీ, జానీపాష, తాళ్ళూరి రమేష్, పెంద్ర అంజయ్య, రాంపుడి నాగేశ్వరరావు, కొమెర వెంకటేశ్వర్లు, మధుశ్రీ, సంజీవరావు, సుభానీ, మాధవరావు, అయ్యప్ప తదితరులు ప్రసంగించారు. మొత్తం 196 మందికి పైగా జర్నలిస్టులు తొలిరోజు సభ్యత్వం తీసుకున్నారు. మొత్తం 285 మంది జర్నలిస్టులు సభకు హాజరయ్యారైనట్లు పేర్లు నమోదు చేసుకున్నారు.

**నియంతృత్వంపై పోరు : బసవ పున్నయ్య**

ఓ రెండు జర్నలిస్ట్ యూనియన్లు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారికి వత్తాసు కొడుతూ.. జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపునయ్య ఆరోపించారు. నాయకులుగా లబ్ధి పొందుతూ.. జర్నలిస్టుల సమస్యలపై స్పందించకుండా... నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్నారని తెలిపారు. నిరంకుశ విధానాలను వ్యతిరేకిస్తూ జర్నలిస్టుల సమస్యలపై నికరంగా పోరాడే టీడబ్ల్యూజేఎఫ్ ను ఆశ్రయిస్తున్నారని చెప్పారు. కొందరు నాటి, నేటి ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యలను గాలికి వదిలి ప్రభుత్వాల వద్ద సైంధవుల పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. యూనియన్ నిర్మాణపరమైన అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇంత భారీగా తరలివచ్చి సభ్యులుగా చేరిన ప్రతి ఒక్క జర్నలిస్టుకూ టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

**ఏ సమస్య వచ్చినా అండగా ఉంటాం: మామిడి సోమయ్య**

జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య హామీ ఇచ్చారు. నియంత పోకడలను వ్యతిరేకిస్తూ 2006లో ఫెడరేషన్ ఆవిర్భవించిందని, ఆనాటి నుంచి నేటి వరకు టీడబ్ల్యూజేఎఫ్ చేస్తున్న పోరాటాలను జర్నలిస్టులు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. జర్నలిస్టుల ప్రతి సమస్యపై నికరంగా పోరాడేది ఒక్క టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అన్నారు. ఖమ్మంలో ఇంత భారీ సంఖ్యలో జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరటం హర్షనీయమని పేర్కొన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో ఖమ్మం జర్నలిస్టులను మభ్య పెట్టే రీతిలో కొందరు వ్యవహరించారని ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ ఆరోపించారు. వాస్తవాలను జర్నలిస్టులకు వివరించి వారిలో చైతన్యం తీసుకొచ్చేలా టీడబ్ల్యూజేఎఫ్ వ్యవహరించిందని పేర్కొన్నారు. వందల సంఖ్యలో సభ్యత్వం తీసుకొని టీడబ్ల్యూజేఎఫ్ ను బలోపేతం చేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకూ యూనియన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

**రియల్ ఫైటర్స్ : ఎస్డీ ఖదీర్, దువ్వా సాగర్**

జర్నలిస్టుల సమస్యలపై నికరంగా పోరాడే రియల్ ఫైటర్స్ టీడబ్ల్యూజేఎఫ్ లో చేరేందుకు ముందుకు రావడం గర్వకారణం అని నూతనంగా యూనియన్ లో చేరిన సయ్యద్ ఖదీర్ , దువ్వా సాగర్ వ్యాఖ్యానించారు. ప్రశ్నించే తత్వం ఉన్న జర్నలిస్టులను కొన్ని యూనియన్లు తట్టుకోలేని స్థితిలో ఉన్నాయని అన్నారు. వృద్ధ జంబూకాలున్న ఆ రెండు యూనియన్ ల నేతలు జర్నలిస్టుల ప్రయోజనాల కన్నా స్వప్రయోజనాలకే విలువనిస్తున్నారని వ్యాఖ్యానించారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా.. ఏ సమయంలోనైనా ఫోన్ చేస్తే ఇట్టే వచ్చి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకత్వం టీడబ్ల్యూజేఎఫ్ చేరే జర్నలిస్టులకు కండువాలు కప్పి స్వాగతించారు. రాష్ట్ర నాయకులకు జిల్లా కమిటీతో పాటు నూతన సభ్యులు శాలువాలు కప్పి పూల మొక్కల ఇచ్చి సన్మానించారు. నాయకులంతా ఐక్యతను చాటుతూ చేయి చేయి కలిపి సమిష్టి అభివాదం చేశారు. సభ ప్రారంభానికి ముందు యూనియన్ కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు అతిథులను వేదిక మీదకు ఆహ్వానించారు. చివరిలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బాలకృష్ణ వందన సమర్పణ గావించారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు పారుపల్లి కృష్ణారావు, ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నాగుల్ మీర, విష్ణు, శ్రీధర్, రామకృష్ణ నాయక్, నాగమణి, రామచంద్రమూర్తి, పాష, అర్షద్, ఉపేందర్, ఫయాజ్, శరత్, సతీష్, రిషి, మూర్తి, నర్సింహారావు, పత్తి శ్రీను, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతిని , వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి .

- ఆమెకు భారతరత్న ఇవ్వాలి
- తెలంగాణ ఉద్యమకారుల ఫారం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే ఐడియాలజీ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పెళ్లూరి విజయ్ కుమార్ అధ్యక్షతన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పూలే ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా
తెలంగాణ ఉద్యమకారుల ఫారం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి మాట్లాడారు . ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జయంతిని , వర్ధంతిని నిర్వహించాలని , స్కూళ్లలో , కాలేజీలలో చిత్రపటాలు ఏర్పాటు చేయాలని , ఆమెకు భారతరత్న ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆమె గొప్ప సంఘ సంస్కర్త , ఉపాధ్యాయిని , రచయిత్రి , నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు . సమాజంలో మహిళా విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలిగా ఎదిగి మహిళకు ఆదర్శంగా నిలిచారు . భర్త జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకొని మహిళలకు పురుషులతో సమానంగా విద్యావకాశాలు కల్పించడానికి కృషి చేశారు . అనారోగ్యంతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు సేవ చేసిన గొప్ప మహిళ . భయంకరమైన ప్లేగు వ్యాధి తో బాధపడుతున్న వారికి సేవ చేస్తూనే మరణించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు , జిల్లా సెక్రటరీ మిర్యాల నాగరాజు , యం.బి.సి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాసాటి హనుమంత రావు , జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకట్రామయ్య , జి.వెంకన్న , రమేష్ , సుదర్శన్ , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకురాలు కొరివి ధనలక్ష్మి , యన్. సుజాత , తీగల రాము తదితరులు పాల్గొన్నారు .

# విద్య, వైద్య రంగాలకి పెద్దపీట వేస్తున్నది ఇందిరమ్మ రాజ్యం

- ఇల్లందు నియోజకవర్గానికి 200 కోట్ల నిధులు మంజూరు
- ఇల్లందు లో 100 పడకల ఆసుపత్రి, ప్రభుత్వ ఐటీఐ నిర్మాణం కు శ్రీకారం
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు
- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,మార్చి 10,** ఇందిరమ్మ రాజ్యం లో ముఖ్య మంత్రి ప్రతి నియోజకర్గంలో విద్య, వైద్య రంగాలకి పెద్దపీట వేశారని, ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా 200 కోట్ల నిధుల ను మంజూరు చేసినట్లు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు, అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను ఎమ్మెల్యే వెల్లడించారు. ఇల్లందు నియోజకవర్గ%శీ% తో పాటు ఇల్లందు పట్టణం లో 100 పడకల ఆసుపత్రి, ప్రభుత్వ ఐటీఐ , యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం హర్షనీయమన్నారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం స్థల సేకరణ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి అసెంబ్లీ ఎన్నికల లో ఇచ్చిన ప్రతి హామీ నీ తప్పకుండా నెరవేర్చడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం లో ఇందిరమ్మ రాజ్యం కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశం లో ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మండల అధ్యక్షుడు పులి సైదులు, ప్రచార కార్యదర్శి జాఫర్, నియోజవర్గ కాంగ్రెస్ నేత సాంబమూర్తి, కాంగ్రెస్ నాయకులు రాము, హరినాథ్ బాబు, నరేష్, సతీష్, రమేష్, శ్రీనివాసరావు, నాగేశ్వరావు, సత్యనారాయణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇండ్ల సర్వే యాప్ వల్ల నష్టపోతున్నా నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయండి

- ప్రగతిశీల యువజన సంఘం పి ఎల్ వై తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి మార్చి 10,**

తెలంగాణ ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇప్పుడు యాప్ లో ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 అని విభజించడం వల్ల నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారని ప్రగతిశీల యువజన సంఘం పి ఎల్ వై తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల యాప్ ను ప్రామాణికంగా చేసుకుని లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది. కానీ కొన్ని సాంకేతిక కారణాల వల్ల నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారు. కావున క్షేత్ర స్థాయిలో పరిశీలించి అభివృద్ధి ఫలాలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద ప్రజలకు చేరేలా ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని. అలాగే ఎల్ 3 నందు ఉన్న కొంత మంది గతంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారు అని వారిని అనర్హులుగా ప్రకటించడం జరిగింది. కానీ వాస్తవానికి ఈ ఎల్ 3 లిస్ట్ నందు ఉన్న వారి లో కొందరు ఆర్థిక స్తోమత లేక మరియు దళారుల మైసం వాళ్ళ ఇళ్లు వచ్చి కూడా కట్టుకోలేను , బిల్లులు కూడా తీసుకోలేదు కానీ ఇప్పుడు వాళ్ళ పేర్లు ఎల్ 3 లో ఉండటం వల్ల వాళ్ళు అనర్హులుగా ప్రకటించడం జరిగింది. ఇలా అయితే నిజమైన లబ్ధిదారులు, పేదలు నష్టపోతున్నారని కావున అలాంటి వారి ని గుర్తించి ఎల్ 1 లో వారి పేర్లు వచ్చే విధంగా పునర్ పరిశీలించి మరొక సారి ఫీల్డ్ సర్వే నిర్వహించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్ గారి ని మీ ద్వారా కోరుతున్నాం. ఈ విషయం పై మా పార్టీ ఆధ్వర్యంలో ఒక్క బృందం కలెక్టర్ ని కలిసి పూర్తి వివరాలు అందజేస్తాం అని తెలియజేశారు. దీని పై ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు.

# ఇల్లెందులో సకల సదుపాయాలతో ఆసుపత్రి నూతన భవన నిర్మాణం



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,మార్చి 10,** ఇల్లందు పట్టణంలో నిర్మించనున్న వంద పడకల ఆస్పత్రి, ఐటిఐ కళాశాల నిర్మాణాల కోసం కేటాయించిన స్థలాలను జిల్లా కలెక్టర్ జితిష్ వి పాటిల్ తో కలిసి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం పరిశీలించారు. రూ. 38 కోట్లతో వ్యయంతో నిర్మించనున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి సకల సదుపాయాలతో నూతన భవన నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఐటిఐ కాలేజ్ భవన నిర్మాణం రూ. 11 కోట్ల 50 లక్షలతో ప్రభుత్వ ఐటిఐ కాలేజ్ భవనం నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. ఇల్లందులో అనువైన స్థలాలను పరిశీలించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ, సింగరేణి స్థలాలను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో సింగరేణి ఇల్లందు ఏరియా జిఎం వీసం కృష్ణయ్య, తహసీల్దార్ రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాయల్ పికిల్స్ ఇంటర్నేషనల్ బ్రాండ్,నూతన షాప్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి కార్యాలయ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి






**సి కె న్యూస్ ప్రతినిధి**
ఖమ్మం నగరం, స్థానిక బైపాస్ రోడ్ లో గల బ్యాంక్ కాలని నందు రాయల.కృష్ణవేణి రాయల్ పికిల్స్ ఇంటర్నేషనల్ బ్రాండ్ నూతన షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా అన్ని రకాల క్వాలిటీ పచ్చళ్ళు దేశ,విదేశాలకు సప్లై అందించే విధంగా ఉందన్నారు.త్వరలో మరి కొన్ని బ్రాంచ్ లు ప్రారంభించేందుకు రాయల్ పికిల్స్ వారు సిద్ధంగా ఉన్నారు అని రాయల కృష్ణవేణి తెలిపారు.ఈ యొక్క వ్యాపారం దిన దిన అభివృద్ధి చెంది దేశ విదేశాల్లో మంచి పేరు రావాలని ఆకాంక్షించారు.నాణ్యమైన,రుచికరమైన వేజ్,నాన్ - వేజ్ పచ్చళ్ళు తక్కువ ధరలకు అందుబాటులో ఉన్నాయని భూక్యా సురేష్ నాయక్ అన్నారు

# ప్లాస్టిక్ నిషేధం..ఇలా సాధ్యమేనా.?

- ఒంగోలులో ప్లాస్టిక్ కవర్లు వినియోగించే షాపుల్లోనే తనిఖీలు
- హోల్సేల్ షాపులపై పెద్దగా దృష్టి పెట్టని కార్పొరేషన్ అధికారులు
- తయారీ సంస్థల నుంచి నిలిపేస్తేనే ఫలితం



**ఒంగోలు మార్చి 10 సి కె న్యూస్ ప్రతినిధి**
పర్యావరణ హితానికి ప్లాస్టిక్ కవర్ల నిషేధం తప్పనిసరి. ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ లాంటి ప్రాణాంతక జబ్బులతో పాటు పశువులు ప్లాస్టిక్ కవర్లు తిని మృత్యువాత పడిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. అయితే ఇటీవల ఒంగోలు కార్పొరేషన్ అధికారులు ప్లాస్టిక్ నిషేధంపై మళ్లీ యుద్ధం ప్రకటించారు. ఫాస్ట్ఫుడ్స్ సెంటర్లు, బేకరీలు, హోటళ్లు, కర్రీ పాయింట్లు.. ఇలా పలు దుకాణాల్లో తనిఖీలు చేపట్టి.. జరిమానాలు విధిస్తున్నారు. ఇది మంచి పరిణామమే.. కానీ ఈ తనిఖీలు నామమాత్రంగానే సాగుతున్నాయనే విమర్శలూ లేకపోలేదు. హోల్సేల్ షాపులపైనా, తయారీ సంస్థలపైనా సరైన దృష్టి పెట్టడం లేదనే ఆరోపణలూ ఉన్నాయి.ప్రజలు ఏ వస్తువులు తెచ్చుకొనేందుకైనా నిత్యం ప్లాస్టిక్ కవర్లను వాడటం సాధారణ విషయంగా మారింది. అది ప్రమాదకరమని తెలిసినా... ఈ బిజీ కాలంలో దాన్ని పెద్దగా పట్టించుకోవటం లేదు. చిరు వ్యాపారులు కూడా ఎవరికివారే తమ వ్యాపారం పోతుందనే భయంతో వాటిని వినియోగిస్తున్నారు. ప్రభుత్వం ఎంతో చిత్తశు ద్ధితో వ్యవహరిస్తేనే ప్లాస్టిక్ సమస్యను పరిష్కరించటం సాధ్యమవుతుంది. చిన్నపామునైనా పెద్ద కర్రతో కొట్టమన్నారు పెద్దలు.. ప్లాస్టిక్ వినియోగం అనేది ప్రస్తుతం అనకొండలా మారింది. ఇలాంటి పెద్ద సమస్యను పరిష్కరించాలంటే మూలాల నుంచే గట్టిగా ప్రయత్నం చేయాల్సి ఉంది. ఒంగోలు కార్పొరేషన్ అధికారులు మాత్రం నామమాత్రపు తనిఖీలకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనపడుతోంది.

**ఒంగోలులో ఇలా.. బాపట్లలో అలా..!**
ఈ నెల నాలుగో తేదీన ఒంగోలు కమిషనర్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ అధికారులు, శానిటేషన్ అధికారులు మొత్తం 60 మందికి పైగా ఐదు బృందాలుగా ఏర్పడి.. నగరంలోని ఫాస్ట్ఫుడ్ సెంటర్లు, హోటళ్లు, కర్రీపాయింట్లు, స్వీట్ షాపులు.. ఇలా పదుల సంఖ్యలో దుకాణాలపై దాడులు చేసి.. 150 కిలోల ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్నారు. దుకాణాదారులకు మొత్తం రూ.33,200 జరిమానా విధించారు. రెండో రోజైన బుధవారం కూడా 75 కిలోల కవర్లు స్వాధీనం చేసుకొని.. 5. 22,700 జరిమానా విధించారు. మూడో రోజైన గురువారం 25 కిలోల కవర్లు స్వాధీనం చేసుకొని.. రూ.8,500 జరిమానా విధించారు. మూడు రోజుల్లో మొత్తం 250 కిలోల వరకు ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్నారు. కార్పొరేషన్ అధికారులు ఎక్కువగా దాడులు చేసింది ప్లాస్టిక్ కవర్లు వినియోగించే షాపుల్లోనే.. ఈ దుకాణాలు, హోటళ్లలో 2 కిలోల నుంచి మహా అయితే 20 కిలోలకు మించి ప్లాస్టిక్ కవర్లు ఉండవు. ఇవి వారం లేదా రెండు వారాల్లో వాళ్ల దగ్గర అయిపోతాయి. తర్వాత ఈ వ్యాపారులు హోల్ సేల్ షాపుల్లోనే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. హోల్సేల్ షాపుల్లోనే ప్లాస్టిక్ కవర్లు లేకుండా చేస్తే ఈ షాపులు కూడా కవర్లు తెచ్చుకొనే అవకాశం చాలా వరకు తగ్గుతుంది.బాపట్లలో మున్సిపల్ అధికారులు ఇదే పంథాను ఎంచుకున్నారు. వాళ్లు ఈ నెల 6న కేవలం రెండు హోల్ సేల్ షాపులపై దాడులు చేసి ఒకే రోజు 950 కిలోల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు. ఒంగోలులో మూడు రోజుల్లో 250 కిలోలు స్వాధీనం చేసుకోగా.. బాపట్లలో ఒక్క రోజే 950 కిలోలు స్వాధీనం చేసుకోవటం గమనార్హం. ఒంగోలులోని బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్, కొత్త కూరగాయాల మార్కెట్లో ఉన్న హోల్సేల్ షాపుల్లో ఇప్పటికీ యథేచ్ఛగా ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్నారు. ఈ హోల్సేల్ షాపులతో పాటు ఈ షాపులకు ప్లాస్టిక్ను తెచ్చే తయారీ సంస్థపై కూడా దాడులు చేస్తే చాలా వరకు ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టే అవకాశం ఉంటుంది.

**ఫ్లెక్సీల నిషేధంపైనా చిత్తశుద్ధి ఏదీ.?**
ఫ్లెక్సీలు కూడా పర్యావరణానికి ప్రమాదకరమే.. కానీ ఫ్లెక్సీల విషయం కూడా రాజకీయ రంగు పులుముకోవడంతో స్థానిక పాలకుల నిర్ణయాలను బట్టి 'నిషేధం' ఆధారపడి ఉంటోంది. ఈ నెల 3న ఒంగోలు నగరంలో డివైడర్లలో మొక్కలు నాటడం, రోడ్ల ఆధునీకరణ కారణంగా ఫ్లెక్సీలను అనుమతించబోమంటూ కమిషనర్ ఉత్తర్వులిచ్చారు. ఈ నిషేధం పాలకవర్గంలోని గ్రూపుల మధ్య వివాదానికి సంబంధించిన విషయమని అందరికీ తెలిసిందే.. గతంలో ఎప్పుడైనా పర్యావ పర్యావరణ హితం కోసమనే ఫ్లెక్సీల నిషేధం విధించేవారు. కానీ ఒంగోలులో మాత్రం అభివృద్ధి పనుల కోసమంటూ ఫ్లెక్సీలను అనుమతించకపోవడం గమనార్హం.

# కాపు సోదరులకు మరిన్ని రుణాలు రంగా విగ్రహావిష్కరణలో మంత్రి స్వామి



**ఒంగోలు మార్చి 10 సి కె న్యూస్ ప్రతినిధి:**భవిష్యత్తులో మరింత మంది కాపు సోదరులకు రుణాలు అందేలా చూస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలవీరాంజనేయ స్వామి భరోసా ఇచ్చారు. జయవరంలో ఆదివారం కాపు సంఘం ఆధ్వర్యంలో వంగవీటి రంగా విగ్రహావిష్కరణ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి స్వామి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి పరితపించే రంగా చిన్న వయస్సులోనే మృతి చెందడం బాధాకరన్నారు. నామినేటెడ్ పదవుల సంపకంలో ముఖ్యమంత్రి సమతూకం పాటిస్తారన్నారు. మూడు పార్టీల అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురందేశ్వరి పూర్తిస్థాయిలో చర్చించిన తర్వాతే ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటారన్నారు. గత తెదేపా హయాంలో కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి అత్యధికంగా రుణాలు అందించామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం వెనుక కాపు సోదరుల కృషి ఎంతో ఉందని, ఈ మైత్రిలో చిచ్చు పెట్టేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారన్నారు.అంతకుముందు అయన రంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సంజీవకుమార్, రాధా, రంగా మిత్రమండలి సంఘం అధ్యక్షుడు పన్నాస పూర్ణచంద్రరావు తెదేపా నాయకులు కామని విజయ్ కుమార్, బెల్లం జయంత్బాబు, బెజవాడ వెంకటేశ్వర్లు, యరమోసు సుధాకర్, సర్పంచి మల్లవరపు పేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 12న "యువత పోరు"తో ప్రభుత్వాన్ని నిలదీద్దాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు..

- 12న 'యువత పోరు'తో ప్రభుత్వాన్ని నిలదీద్దాం
- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కూటమి సర్కార్
- ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసే వరకు పోరు
- నిరుద్యోగులను నమ్మించి నట్టేట ముంచారు
- నిరుద్యోగభృతి పేరుతో మరో వంచన
- కూటమి సర్కర్ వైఫల్యాలను ఎత్తిచేపేలా వైయస్ఆర్సీపీ నిరసనలు
- అన్ని వర్గాలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలి
- యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ



**గుంటూరు, మార్చి..10 సి కె న్యూస్ ప్రతినిధి**
యువతి యువకులకు పిలుపునిచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు పిలుపునిచ్చారు..
ఈనెల 12న చేపట్టిన 'యువత పోరు' ద్వారా రాష్ట్రంలో యువతను, నిరుద్యోగులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరిని నిలదీయాలని అంబటి పిలుపునిచ్చారు. అందుకోసం తలపెట్టిన యువత పోరులో కలిసి వచ్చే అన్ని విద్యార్థిసంఘాలు, యువజన సంఘాలతో వైయస్ఆర్సీపీ నేతృత్వంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా కలెక్టరేట్ల ఎదుట విద్యార్థులు, నిరుద్యోగులు, యువతతో కలిసి వైయస్సార్సీపీ శ్రేణులు ప్రదర్శన కార్యక్రమం చేపట్టాలి,అనంతరం కలెక్టర్లకు సమస్యలపై విజ్ఞాపన పత్రాలు అందజేయడం జరుగుతుందనీ తెలిపారు..
ఈ కార్యక్రమాన్ని, నియోజకవర్గ ఇన్చార్జ్లు, మండల స్థాయి నేతలు సమన్వయంతో విజయవంతం చేయాలి అని కోరారు..
ఈ కార్యక్రమంలో పొన్నూరు ఇన్చార్జి అంబటి మురళి, లేళ్లప్పిరెడ్డి, గుంటూరు ఇంచార్జ్ నూరి ఫాతిమా, మాజీ డిప్యూటీ మేయర్ వజ్రా బాబు, యువజన అధ్యక్షుడు చైతన్య మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు...

# పొగాకు కొనుగోలు ఇక మొదలు

- గంపెడాశతో రైతన్న ఎదురుచూపులు
- రైతు ఆశలు ఫలించేనా... గిట్టుబాటు ధర లభించేనా!



**ఒంగోలు మార్చి 10 సి కె న్యూస్ ప్రతినిధి** ఆరుగాలం శ్రమించి పండించిన రైతు చేతిలో ధర ఉండదు. మార్కెట్లో వ్యాపారి అడిగినంతకు ఇచ్చి రావాల్సిందే. ఒక ఏడాది లాభం వస్తే నాలుగేళ్లు రోడ్డెక్కాల్సిన పరిస్థితి పొగాకు రైతులది. గత మూడేళ్లుగా మార్కెట్లో మంచి ధరలు లభించడంతో ఈ ఏడాది రైతులు అధిక విస్తీర్ణంలో పంట సాగు చేశారు. ఈ ఏడాది సాగు ఆరంభం నుంచే ప్రకృతి కన్నెర్ర చేయడంతో రైతులకు పెట్టుబడి రెట్టింపైంది. ఈ ఏడాది సాగులో జాప్యం కావడం... వేసవిని దృష్టిలో ఉంచుకుని పగటి ఉష్ణోగ్రతలు పెరగడం దిగుబడుల పైనా ప్రభావం చూపింది. దీంతో మార్కెట్లో లభించే ధర పైనే రైతుల ఆశలన్నీ పెట్టుకున్నారు.గత ఏడాది పోటాపోటీ, గతేడాది మార్కెట్లో అన్ని రకాల పొగాకును వ్యాపారులు పోటాపోటీగా కొనుగోలు చేయడంతో అత్యధిక ధరలు లబించాయి. బ్యారణ్కు రూ.5 లక్షల వరకు రైతుకు అదాయం వచ్చింది. ఈ ఏడాది కర్ణాటకలో 100 మి.కిలోలకు అనుమతి ఇవ్వగా, 04 మి. కిలోలే ఉత్పత్తి కానున్నట్లు అంచనా. ఈ నేపథ్యంలో ఆంధ్రా సీజనక్కు మంచి గిరాకీ ఉంటుందని జిల్లాలోని రైతులు ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెంచారు. ఈ ఏడాది 161 మి.కిలోల పంట ఉత్పత్తి కానున్నట్లు అంచనా. బోర్డు అనుమతి కంటే ఇది 57.10 మి. కిలోలు ఎక్కువ. ఈ నేపథ్యంలో ఒంగోలు-1, కొండపి, పొదిలి, కందుకూరు-1 కేంద్రాల్లో సోమవారం ఒంగోలు-2, బంగుటూరు, కనిగిరి, వెల్లంపల్లి, కలిగిరి, డీసీపల్లి, కందుకూరు-2 కేంద్రాల్లో ఈ నెల 19న కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయి.ఎస్బీఎస్, ఎస్ఎల్ఎస్ రీజియన్ల పరిధిలో సాగు విస్తీర్ణం, అనుమతి వివరాలు...పొగాకు రైతులు: 30,109 మంది , మొత్తం బ్యారన్లు: 24,575,అనుమతిచ్చిన విస్తీర్ణం: 68,699.95 హెక్టార్లు,సాగు చేసిన విస్తీర్ణం 87,988.70 హెక్టార్లు, అనుమతిచ్చిన ఉత్పత్తి పరిమాణం: 103.90 మి.కిలోలు
,ఈ సీజన్లో పంట ఉత్పత్తి అంచనా: 161 మి. కిలోలు

# మురిపిస్తున్న ఉప్పు ధరలు



**ఒంగోలు మార్చి 10 సి కె న్యూస్ ప్రతినిధి:**ఉప్పు సాగు రైతులకు ఏటా కష్టాలు తప్పడం లేదు. కొత్తపట్నం మండలంలో మోబుమాల, బీరంగుంట, కొత్తపట్నం గ్రామాల్లో ఈ పంట సాగు ఎక్కువ. ఆయా ప్రాంతాల్లో సుమారు 760 ఎకరాల వరకు సాగులో ఉంది. వేసవి పంట కావడంతో... ఎండలు ఎంత ఎక్కువగా కాస్తే అంతగా దిగుబడులుంటాయి. ఈ ఏడాది పరిస్థితులు కాస్త ఆశాజనంగా ఉన్నాయి. ప్రస్తుతం క్రయవిక్రయాలు ఊపందుకున్నాయి. దీంతో తీర ప్రాంత గ్రామాల్లో కొఠారుల వద్ద ఉదయం 5 నుంచి రాత్రి 7 గంటల వరకు కూలీలు, రైతులు, దళారులు, వ్యాపారులతో సందడి వాతావారణం కనిపిస్తోంది.ప్రస్తుతం మట్టి పనులు పూర్తి చేసిన రైతులు ఉప్పు తీతలు ప్రారంభించారు. కొందరు ఇప్పటికే రెండు, మూడు తీతల ఉప్పును తీశారు. ఎనిమిది రోజులకు ఒకసారి ఎకరాకు 50 బస్తాల వరకు ఉప్పు వస్తుండటంతో ఎప్పుడు తీసినది అప్పుడే విక్రయిస్తున్నారు. వివిధ రకాల తెలుపును బట్టి వ్యాపారులు 17 టన్నులను రూ. నాలుగు వేలకు కొనుగోలు చేస్తున్నారు. అనంతరం వ్యాపారులు తెలంగాణ, మధ్యప్రదేశ్తో పాటు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. గత సీజన్తో పోల్చుకుంటే ప్రస్తుతం ధరలు ఆశాజనకంగా ఉన్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# విఠలాచార్య సినిమాలా 'అవతార్- 3'




అవతార్ ఫ్రాంఛైజీలో అవతార్ 1, అవతార్ 2 విడుదలై బిలియన్ డాలర్ వసూళ్లతో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అవతార్ తో పోలిస్తే అవతార్ 2 ఆశించినంత వసూలు చేయకపోయినా, కలెక్షన్ల పరంగా కొదవేమీ లేదు. ఇప్పుడు అవతార్ 3 ఎప్పుడు విడుదలవుతుందా? అంటూ ప్రపంచవ్యాప్తంగా అభిమానులు వేచి చూస్తున్నారు.దర్శకనిర్మాత జేమ్స్ కామెరూన్ తాజాగా అవతార్ 3 గురించి కొత్త అప్ డేట్ అందించారు. %-%అవతార్: ఫైర్ అండ్ యాష్%-%(అవతార్ 3) రన్ టైమ్ చాలా సుదీర్ఘంగా ఉంటుందని అన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 19న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతున్న అవతార్ 3 రన్ టైమ్ రెండో భాగం కంటే ఎక్కువగా ఉంటుందని ధృవీకరించారు. అవతార్: ఫైర్ అండ్ యాష్ 3 గంటల 12 ని.ల రన్‌టైమ్ ఉన్న %-%అవతార్: ది వే ఆఫ్ వాటర్%-% కంటే ఎక్కువ నిడివి ఉంటుందని జేమ్స్ కామెరూన్ ధృవీకరించారు. దీనిని బట్టి ఇది కచ్చితంగా మూడున్నర గంటల నిడివితో వస్తుందని అభిమానులు అంచనా వేస్తున్నారు.ఎంపైర్ మ్యాగజైన్‌తో కామెరూన్ మాట్లాడుతూ- మూడవ భాగాన్ని పొడిగించాలనే నిర్ణయం క్రియేటర్ల సమాలోచనల కారణంగా జరిగిందని పేర్కొన్నారు. అవతార్ 2 ప్రథమార్థంతో కనెక్ట్ చేసే కొన్ని అంశాలకు సంబంధించి మాకు చాలా గొప్ప ఆలోచనలను జత చేసాము. నిడివి పెరగడానికి కారణమిదేనని కామెరూన్ తెలిపారు. నిడివి ఎక్కువ ఉన్నా సినిమా స్లోగా సాగదు. సినిమా బుల్లెట్ రైలు లాగా కదులుతుంది. కానీ పాత్రలకు తగినంత స్పేస్ కావాలి. అందుకే పార్ట్ 3 నిజానికి రెండో భాగం కంటే కొంచెం పొడవుగా ఉంటుంది! అని అన్నారు.కామెరాన్ - రిక్ జాఫాతో కలిసి స్క్రిప్ట్ రాసిన అమండా సిల్వర్ %-%ఫైర్ అండ్ యాష్%-% అనేది %-%ది వే ఆఫ్ వాటర్%-% నుండి కనెక్టయిన పాత్రలతో ఒక ప్రత్యేక చిత్రం అని పేర్కొంది. ఎందుకంటే కథ కేవలం యాక్షన్, విజువలైజేషన్ ని మించి ఉంటుంది. సినిమాలో పాత్రలను మరింత లోతుగా తెరపై చూపడానికి స్పేస్ అవసరమని రచయిత అన్నారు. ఈ చిత్రం అవతార్ విశ్వానికి కొత్త అంశాలను పరిచయం చేస్తూ పాత్ర ప్రయాణాలను మరింత అభివృద్ధి చేస్తుందని కామెరాన్ కూడా అంగీకరించారు. ఒకప్పుడు తెలుగు సినిమా క్లాసిక్ డే దర్శకదిగ్గజం విఠలాచార్య సుదీర్ఘ నిడివి ఉన్న సినిమాలను తీసేవారు. ఆయన సినిమాలు సుమారు 2గంటల 45 నిమిషాలు ఉండేవి. ఇప్పుడు కామెరూన్ అంతకుమించిన నిడివితో సినిమాలు తీస్తున్నారు.ఆగస్టు 2024లో %-%డిస్నీ %ఞ%23 ఎక్స్‌పో%-% సందర్భంగా జేమ్స్ కామెరాన్ ఈ చిత్రం టైటిల్ ని ప్రకటించారు. కాన్సెప్ట్ ఆర్ట్‌ను ప్రదర్శించాడు. సామ్ వర్తింగ్టన్, జోయ్ సల్దానా జేక్ సల్లీ - నెయ్టిరి పాత్రలను తిరిగి పోషిస్తారు. అవతార్ 3 కథేంటో ఇప్పటివరకూ కామెరూన్ చెప్పనే లేదు. కానీ ఇది ఎగ్జయిట్ చేస్తుందని ప్రతిసారీ చెబుతున్నారు. అవతార్ 4, అవతార్ 5 సినిమాలు ఉన్నాయని కూడా ధృవీకరించాడు. తాను పూర్తిగా ఈ ప్రాజెక్టులకు అంకితమయ్యానని, బలవంతం చేస్తేనే ఆపేస్తానని పేర్కొన్నాడు.



## సిజ్లింగ్ సోనాల్ యొక్క అద్భుతమైన చిత్రాలు





## అమేజింగ్ అషు రెడ్డి ఎరుపు రంగులో మెరిసిపోయాడు: ఆమె అద్భుతమైన చిత్రాలను చూడండి!

# తెలుగు లోగిళ్లలో భాగ్యం నాటి నాయికల్లా!

తెలుగు అమ్మాయే అయినా ఓన్ చేసుకోవడానికి మాత్రం ఐశ్వర్యా రాజేష్ విషయంలో చాలా సమయం పట్టింది అన్నది వాస్తవం. -భా - అంటూ భాగ్యం ఒక్క డైలాగుతో తెలుగు అమ్మాయి పెర్ఫార్మెన్స్ అంటే ఇలా ఉంటుంది? అని నిరూపించింది. -సంక్రాంతికి వస్తున్నాం - చిత్రంలో విక్టరీ వెంకటేష్ కి భార్య పాత్రలో నటించిన ఐశ్వర్యా రాజేష్ కిప్పుడు తెలుగు ఆడియన్స్ నీరాజనాలు పడుతోన్న సంగతి తెలిసిందే.ఆమెకంటూ ప్రత్యేకమైన అభిమమానులు ఏర్పడ్డారు. ఫ్యామిలీ ఆడియన్స్ లో ఓ ప్రత్యేక నటిగా గొప్ప స్థానాన్ని సంపాదించింది. ఒకప్పుడు ఇలాంటి ఇల్లాలి పాత్రలు పోషించాలంటే? సౌందర్య, ఆమని, రమ్యకృష్ణ లాంటి నటులు మాత్రమే సరితూగేవారు. అప్పట్లో వాళ్ల నటనకు మాత్రమే అలాంటి ఆడియన్స్ ఉండేవారు. మళ్లీ చాలా కాలానికి అలాంటి అభిమానుల్ని ఐశ్వర్యా రాజేష్ ఒక్క సినిమాతో సంపాదించుకుంది.అయితే ఈ సక్సెస్ ఐశ్వర్యకు అంత తేలిగ్గా రాలేదు. తెలుగు అమ్మాయి అయినా ఐశ్వర్యకు తెలుగు వాళ్లు అవకాలివ్వలేదు. చిన్నప్పుడు రాజేంద్ర ప్రసాద్ నటించిన - రాంబంటు -లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించింది. కానీ హీరోయిన్ గా మాత్రం కోలీవుడ్ అవకాశిలిచ్చింది. అక్కడ నిరూపించుకున్న తర్వాత టాలీవుడ్ లో ప్రయాణం మొదలు పెట్టింది. ఆరేళ్ల క్రితమే -కౌసల్య కృష్ణమూర్తి - సినిమాలో నటించింది.ఆ తర్వాత -మిస్ మ్యాచ్ -వరల్డ్ ఫేమస్ లవర్ - రిపబ్లిక్ -లాంటి చిత్రాల్లో నటించింది. ఇవేవి కూడా ఐశ్వర్యని టాలీవుడ్ లో బిజీ నటిగా మార్చలేకపోయాయి. దీంతో కోలీవుడ్ లో కొనసాగుతూనే ఇక్కడ ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో దర్శకుడు అనీల్ రావిపూడిలో ఆమె లో కొత్త యాంగిల్ చూసాడు. అలా -సంక్రాంతికి వస్తున్నాం - లో వెంకీ భార్య పాత్రకు అవకాశం వచ్చింది. ఈ సినిమా సక్సెస్ తో ఐశ్వర్యకు అవకాశాలు క్యూ కడుతున్నాయని సమాచారం.